ANDHRA BHOOMI Phones: Editorial—74083
SECUNDERABAD ANDHRA PRADESH Office—Three Lines 72126

Reg. H. 389

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * *

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

సంపుటి 8 : సంచిక 64 * సికిందరాబాద్ 5.12.1967 మంగళవారం * 6 పేజీలు : 10 పైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక మనుటు ద్వారా	పోస్టు ద్వారా	విదేశం ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	50-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	3-85	4-45

వివరాలకు : మేనేజర్, "ఆంధ్రభూమి", సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

రంజాన్ అమ్మకంపైన 10% తగింపు గలదు
అధునిక నమూనాలలో అందమైన "చీరెలు"
అన్ని రకాల ప్రీంట్ దుస్తుల వస్త్రాలు గలవు
లేడీస్ ఫేర్
ఆబిడ్‌రోడ్, ఫోన్: 51765
(BAP)

పశ్చిమబెంగాల్ గవర్నర్‌ను బర్తరఫ్ చేయాలనే తీర్మానాలపై ఓటుమి

ఘోషనాయకత్వాన మంత్రివర్గం ఏర్పాటు న్యాయసమ్మతమేనని పార్లమెంటుఉభయసభల సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (పి.టి.ఐ., యు ఎన్ ఐ)

పశ్చిమ బెంగాల్‌లో డాక్టర్ పి సి ఘోష్ ముఖ్యమంత్రిగా ఉన్న ప్రభుత్వం "న్యాయబద్ధంగా ఏర్పడినదే" నన్న కేంద్రప్రభుత్వ వాదాన్ని పార్లమెంటు నేడు ఆమోదిస్తూ రాష్ట్రగవర్నర్ శ్రీ ధర్మవీరను బర్తరఫ్ చేయాలన్న వామపక్షవర్గాల తీర్మానాన్ని త్రోసిపుచ్చింది.

పీజుల హెచ్చింపుపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చర్చలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 4

స్కూలు ఫీజుల హెచ్చింపునుగూర్చి, ఫీజు హెచ్చింపును పూర్తిగా ఉపసంహరించుకోవాలనే విద్యార్థుల కోర్కెలను గూర్చి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు విద్యామంత్రి శ్రీ రాఘవులుతోను, తెలంగాణా వాయకులతోను చర్చలు జరిపారు.

ముఖ్యమంత్రి నివాసంవద్ద జరిగిన యీసమావేశంలో నేడుచర్చలు పూర్తి కాలేదు. రేపు ఉదయం వారు తిరిగి చర్చలు జరుపుతారు.

అనంతరం ముఖ్యమంత్రి ట్యూషన్ ఫీజు [illegible] పెంపును మరికొంత తగ్గించే [illegible] సూచనవస్తున్నాయి. గత వారంలో 50 శాతం తగ్గిస్తూ ముఖ్యమంత్రి ప్రకటించారు.

రెవిన్యూ మంత్రి శ్రీ రాజు, జనసంబంధ శాఖా మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ విద్యాశాఖాధికారి శ్రీ జె కె కిష్టర్ తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు కూడా నేటి సమావేశానికి హాజరైనారు.

వగరంలోను, తెలంగాణా ప్రాంతంలోను కూడా విద్యార్థులు నేడుకూడా

మిగతా 6 వ పేజీలో

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (పి.టి.ఐ., యు ఎన్ ఐ)

పశ్చిమ బెంగాల్‌లో డాక్టర్ పి సి ఘోష్ ముఖ్యమంత్రిగా ఉన్న ప్రభుత్వం "న్యాయబద్ధంగా ఏర్పడినదే" నన్న కేంద్రప్రభుత్వ వాదాన్ని పార్లమెంటు నేడు ఆమోదిస్తూ రాష్ట్రగవర్నర్ శ్రీ ధర్మవీరను బర్తరఫ్ చేయాలన్న వామపక్షవర్గాల తీర్మానాన్ని త్రోసిపుచ్చింది.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ ను బర్తరఫ్ చేయాలని కోరుతూ పార్లమెంటు ఉభయ సభలలోనూ చర్చకు వచ్చిన తీర్మానాలు వీగిపోవడంతో ప్రతిపక్షాల సభ్యులు నిరసన పూర్వకంగా వాకౌట్ చేశారు. ఆ తరువాత, పశ్చిమ బెంగాల్ పరిస్థితులపై హోంశాఖ మంత్రి శ్రీ చవాన్ చేసిన ప్రకటనను ఆమోదిస్తూ వచ్చిన తీర్మానాలను వోటుకు పెట్టగా ఉభయ సభలు ఆమోదించాయి.

లోక్ సభలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, ఎస్.ఎస్.పి. డి.ఎమ్.కె పార్టీల సభ్యులు కొందరు ఇండిపెండెంటు సభ్యులు 40-50 మంది వాకౌట్ చేశారు రాజ్యసభలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, ఎస్ ఎస్.పి. పి ఎస్.పి. పార్వర్డ్ బ్లాక్ సభ్యులు ఒక ఇండిపెండెంటు సభ్యుడు మొత్తం ఎనిమిది మంది వాకౌట్ చేశారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ ను బర్తరఫ్ చేయాలన్న తీర్మానానికి లోక్ సభలో వ్యతిరేకంగా 216, అనుకూలంగా 71 వోట్లు రాగా వీగి పోయింది. ప్రభుత్వ ప్రకటనను సమర్థించే తీర్మానానికి అనుకూలంగా 195, వ్యతిరేకంగా 21 వోట్లు వచ్చాయి. రాజ్యసభలో ఈతీర్మానాలపై మూజువాణీ వోట్లతో నిర్ణయం జరిగింది.

గవర్నర్ చర్యనుగట్టిగా సమర్థిస్తూ హోంశాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ముందు లోక్ సభలోనూ, ఆ తరువాత రాజ్యసభలోనూ ప్రసంగించారు. ఆయన ప్రసంగాల మధ్యలో కాంగ్రెస్ సభ్యులు హర్షధ్వానాలు చేస్తూండగా ప్రతిపక్షాల సభ్యులు అడ్డు తగులుతూ వచ్చారు. "ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి గవర్నర్ ఆ చర్య గైకొన్నారు. ఆయన అలా చేయకపోతే తన విధి నిర్వహణలో విఫలుడై పట్టే అయేది" అని శ్రీ చవాన్ ప్రకటించారు.

"అనంగతమైన రాజ్యాంగ సమస్యలను ప్రస్తావించడం, సంక్షోభం కుట్ట చేసింది గగ్గోలు పెట్టడం ద్వారా అసలు మూలకందమైన సమస్యను సభ్యసంఘటనకు తివర్గానికి అనే బిల్లులో మెజారిటీ గల సభ్యుల మద్దతు లేకపోవడాన్ని మరుగు పరచడానికి ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నించారని శ్రీ చవాన్ చెప్పారు.

శ్రీ ధర్మవీరను ప్రశంసిస్తూ, ఆయన పరిపాలనాధ్యక్షుడు అయినకు రాజకీయాభిమాన దురభిమానాలేవీ లేవని ఆయన పంజాబ్ గవర్నర్‌గా ఒక కాంగ్రెసేతర ప్రభుత్వంలో ప్రమాణ స్వీకారం చేయడమే అందుకు కారణమని శ్రీ చవాన్ చెప్పారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకే గవర్నర్ అజయ్ ముఖర్జీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేశారని శ్రీ చవాన్ చెప్పగా అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ అభ్యంతరం తెలుపుతూ కాంగ్రెసుకు అనుకూలించేదే ప్రజాస్వామ్యమైతే అప్రజాస్వామ్యాన్ని ప్రజలు శాసనం చేస్తారని అన్నారు.

శ్రీ చవాన్ ఎదురు దెబ్బతిన్న శ్రీ గోపాలన్ ప్రజాస్వామ్యానికి చాలా పరిమితమైన అర్థం చెబుతున్నారని, "ఈ ప్రజాస్వామ్యాన్ని శాసనం చేస్తాం" అని అంటున్నారని చెప్పారు.

ప్రతిపక్షాల సభ్యులు పెద్దగా మాట్లాడడంవల్ల శ్రీ చవాన్ అంత కంటే పెద్దగా మాట్లాడుతూ, "భారత ప్రజాస్వామ్య కోటరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి లేదు. దీనిని దేశంలోని 50 కోట్ల మంది ప్రజలు ఆమోదిస్తున్నారు" అని చెప్పారు.

శ్రీ చవాన్ వాదాన్ని పూర్వపక్షం చేయడానికై అతివాద కమ్యూనిస్టు సభ్యులు శ్రీయుతులు ఉమాబాధ్, ఎస్. ఎమ్ బెనర్జీ, ఇంద్రజిత్ గుప్త మాట్లాడుతూ, 50 కోట్ల మంది ప్రజలూ కాంగ్రెస్‌కు వోటు చేయలేదని అన్నారు "తొమ్మిదిరాష్ట్రాలలో మీరు ఓడిపోయారు" అని శ్రీ ఉమాబాధ్ అన్నారు

సభలో ప్రసంగత వెలబోన్న తరువాత శ్రీ చవాన్ తిరిగి మాట్లాడుతూ గత ఆరు మాసాలలో అనేక గడ్డు పరిస్థితులు ఏర్పడివాయనీ తామెంతో ఓర్మి చూపుతున్నందుకు తన పార్టీ సభ్యులు కూడా తనను విమర్శిస్తున్నారని అన్నారు

ఒక రాష్ట్రంలోని పరిస్థితుల, రాజకీయ స్థితిగతుల మంచిచెడ్డలను చివరకు నిర్ణయించేది గవర్నరేనని, పరిస్థితులలో వస్తున్న పరిణామాలను ఆయన ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని శ్రీ చవాన్ పునరుద్ఘాటించారు.

సభలో జరిగిన చర్చను తానునిష్పక్షపాత దృష్టితో వినటూ వచ్చానని, ప్రతి

(మిగతా 6 వ పేజీలో)

అధ్యక్షపదవికి పోటీనుండి మోహన్ ధారియా ఉపసంహరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (పి టి ఐ, యు ఎన్ ఐ)

పార్లమెంటు గౌరవ్యుడు శ్రీ మోహన్ ధారియా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ నుండి ఉపసంహరించుకున్నారు.

ఆయన పేరును ప్రతిపాదించిన వారి పక్షాన శ్రీ చంద్రశేఖర్ ఒక ప్రకటన చేస్తూ, తాము విధించిన షరతులకు దాదాపు పూర్తిగా సరిపోయే అభ్యర్థిని రాజీ చర్చలద్వారా నిర్ణయించడం జరిగింది గనుక శ్రీ ధారియా అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొంటున్నామని చెప్పారు.

అయితే ఈ రాజీ పథకానికు అవలంబించిన పద్ధతి చాలా అసంతృప్తికరంగా ఉన్నదని ఆయన అన్నారు.

పార్టీ ఆమోదించినదశసూత్ర కార్యక్రమం అమలు జరిపించడానికి ఎఐసిసి కార్యాలయాన్ని కూడా చేయడానికి శ్రీ నిజలింగప్ప తన సర్వశక్తులను వినియోగించవలసిన అవసరమున్నదని ఆయన ఈ ప్రకటనలో అన్నారు

శ్రీ నిజలింగప్పకు తాము సంపూర్ణంగా మద్దతు నిస్తామని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

లక్నోలో మళ్లీ బాష్పవాయుప్రయోగం

లక్నో, డిసెంబర్ 4 (పి టి ఐ)

ఇక్కడ నేడు మధ్యాహ్నం మళ్లీ ఒక గుంపును చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు గోళాలు ప్రయోగించారు

అంతకు ముందు అయిదు గురు విద్యార్థులు యూనివర్సిటీ ఆవరణ నుండి బయటకు వచ్చి నిషేధాజ్ఞలను ఉల్లంఘించి అరెస్టయినారు

నగరంలో అనేక చోట్ల హింసాకాండలు జరిగినట్టు వార్తలు వచ్చాయి

మూడు బస్సులు దెబ్బతిన్నాయి కండక్టర్ డెవరుకు గాయాలు తగిలాయి యూనివర్సిటీ ఆవరణలో పరిస్థితి నేడు తీవ్రంగానే ఉంది

అధికార భాషా బిలును ఉపసంహరించుకోవాలని కోరుతూ 9 మంది జనసంఘ కార్యకర్తలు సత్యాగ్రహం చేసి అరెస్టయినారు. విద్యా మంత్రుల వద్ద పోలీసులను నియమించారు

ఇంగ్లీషు కొనసాగింపునకు వ్యతిరేకంగా నినాదాలు తెస్తూ 300 మందినగరంలో ఊరేగింపు జరిపారు

ఢిల్లీ యూనివర్సిటీ ఆవరణలో కూడా విద్యార్థులు ఇంగ్లీషు వ్యతిరేక నినాదాలు చేశారు. విద్యార్థి నాయకులలో కొందరు పమ్మె జరుపాలని విజ్ఞప్తి కూడా చేశారు.

కొరత ప్రాంతాలలో లెవీ, ఆపరేషన్ సరఫరాపై ఉన్నతస్థాయి చర్చలు

ఏడు ఆంధ్ర జిల్లాలలో కరువు తాండవిస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 4

కరువు ప్రాంతాలలో గైకొనవలసిన సహాయక చర్యల గురించి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రెవెన్యూ సివిల్ సప్లయ్ శాఖల మంత్రి శ్రీ వి. బి. రాజుతోను రెవెన్యూ బోర్డు సభ్యులతోను సివిల్ సప్లయ్ శాఖ అధికారులతోను అదనపు ఉప్పత్తి గల జిల్లాల కలెక్టర్లతోను సమావేశనలు జరిపారు.

ధాన్యసేకరణ కొరత ప్రాంతాలకు రవాణాకు సంబంధించిన వివరాలను రూపొందిస్తున్నారని, డిసెంబరు 18వ తేదీన జరగనున్న మంత్రివర్గసమావేశంలో సహాయక చర్యలకు తుది రూపమివ్వడం పూర్తి కాగలదని ముఖ్యమంత్రి చెప్పారు.

జిల్లాలలో సంచారం సమాలు చేయడానికిగాను అనధికార సంఘాలు సర్వాటు చేయడానికి కలెక్టర్లకు అధికారమిచ్చేశామని. గుంటూరుజిల్లాలోని 5 తాలూకాలు నెల్లూరు జిల్లాలోని 4 తాలూకాలు అనంతపురం జిల్లాలోని కొన్ని ప్రాంతాలు, చిత్తూరు, తూర్పు గోదావరిజిల్లా, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలోని జనామీడిత ప్రాంతం ఈ నిధులు తరితర సహాయం తదితరాలు కావాలని ముఖ్యమంత్రి రాజధాని పత్రికా ప్రతినిధులకు చెప్పారు ఇక రేపటిమండి ఆయన జనామీడిత ప్రాంతాలలో పర్యటన గావిస్తారు.

తుంబా కేంద్రం నుండి స్వదేశీ రాకెట్ ప్రయోగం

(ట్రివేండ్రం, డిసెంబర్ 4 (పిటిఐ)

మనదేశంలోనే తయారైన రోహిణి ఆర్ హెచ్ - 75 అనే రాకెట్ ను తుంబా కేంద్రం నుండి నేటి ఉదయం విజయవంతంగా పరీక్షించారు.

మన దేశంలో తయారైన రాకెటును పరీక్షించడం ఇది రెండవ సారి మరో రాకెట్ ను కూడా ప్రయోగిస్తారు.

మోటార్ ఏ విధంగా పని చేస్తుందో చూడడమే ఈ పరీక్షల [illegible] ఉద్దేశ్యమని తుంబా [illegible] తెలిపారు. [illegible] రాకెట్ [illegible] తొమ్మిది కిలోమీటర్ల ఎత్తుకు వెళ్ళగలదని ఆయన చెప్పారు.

గిల్ ప్రభుత్వాన్ని గుర్తించడానికి పంజాబ్ ప్రతిపక్షాల నిరాకరణ

శాసన సభలో తీవ్ర వాదోపవాదాలు: స్పీకరు రూలింగ్ నేటికి వాయిదా

చండిగఢ్, డిసెంబర్ 4 (పి టి ఐ, యు ఎన్ ఐ)

గిల్ మంత్రివర్గం "అక్రమమైనది రాజ్యాంగ విరుద్ధమైనది కనుక దానిని గుర్తించం అని పంజాబ్ శాసన సభలో ప్రతిపక్ష సభ్యులు చెప్పారు ఈ మంత్రివర్గం నియామకం రాజ్యాంగ సమ్మతమైనదన్న వాదాలపై రేపు రూలింగ్ ఇస్తానని స్పీకర్ చెప్పారు

అసెంబ్లీ శీతాకాల సమావేశం నేడు ప్రారంభంకాగానే ప్రతిపక్షమైన ఐక్య సంఘటన సభ్యులు పై విధంగా వాదాలు చేశారు. స్పీకర్ శ్రీ జోగిందర్ సింగ్ మన్ ప్రశ్నోత్తరాల సమయాన్ని రద్దు చేసి దీనిపై పూర్తి చర్చ జరపవలసిన అవసరం ఇచ్చారు ప్రభుత్వ కార్యక్రమం మేరే నేడు అసెంబ్లీలో చర్చకు రాలేదు

ఈవిషయంపై సభలో మూడు గంటలు వేడి ఉద్రిక్తపూర్వకంగా చర్చ జరిగిన తరువాత స్పీకర్ సమావేశాన్ని వాయిదావేస్తూ, దీనిపై తన రూలింగ్ ను రేపు ప్రకటిస్తానని చెప్పారు ఈ ఉద్రిక్తతలో ప్రభుత్వపక్షం, ప్రతిపక్షాల సభ్యులమధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి ఉపముఖ్యమంత్రి శ్రీ సర్దార్ సింగ్ కోహిలోనహా వలువురు ఇతర సభ్యులను స్పీకర్ మందలించవలసి వచ్చింది

నవంబర్ 25వ తేదీన ఏర్పడిన గిల్ మంత్రివర్గం అసెంబ్లీ ముందుకురావడం ఇదే ప్రథమం. ఐక్యసంఘటనకు చెందిన వారు ప్రదర్శనలు జరపవచ్చునన్న అనుమానంతో శాసనసభా భవనం చుట్టూ పాయుధులైన పోలీసులను కాపలా పెట్టారు అయితే ప్రదర్శనలు మాత్రం జరగలేదు.

వారంలోగా చార్జీలు తగ్గించకపోతే ఆందోళన'

రోడ్డురవాణా కార్పొరేషన్‌కు విద్యార్థిసంఘం హెచ్చరిక

హైదరాబాదు, డిసెంబర్ 4 (పి. టి. ఐ)

కాలం తోలులోగా బస్సు చార్జీలను తగ్గించాలనీ లేని పక్షంలో ఉద్యమం జరుపుతామనీ ఉస్మానియా విశ్వవిద్యాలయ సంఘం రోడ్డు కార్పొరేషన్‌ను హెచ్చరించింది.

నగరంలో అకారణం బస్సు చార్జీలను పెంచివేయడంపట్ల ప్రతి ఒక్కరూ నిరసన తెలపాలని విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ కె దేవేందర్ రెడ్డి నేడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు ఆందోళన ప్రారంభించడానికి విద్యార్థులు యావన్మందీ సిద్ధం కావాలని కూడా ఆయన విజ్ఞప్తి చేసారు.

మంత్రివర్గ విస్తరణ

మరి ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకారం

చండిగఢ్, డిసెంబర్ 4 (పిటిఐ)

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్ సింగ్ గిల్ నేడు కూర్చిన్నారు [illegible] మంత్రులను, ఒక సహాయమంత్రిని నియమించడంద్వారా తమ మంత్రివర్గ సభ్యులసంఖ్యను 16కు పెంచారు.

పూర్వపు ఐక్యసంఘటన మంత్రివర్గ సభ్యుడైన శ్రీ హ్యారాలాల్ ధవాన్ (ఆర్ పి ఐ, కౌదురిక కార్డ్ సింగ్ కేబినెట్ మంత్రులుగాను, డాక్టర్ గురుచరణ్ సింగ్ సహాయ మంత్రిగాను నేడు ఉదయం ప్రమాణస్వీకారం చేశారు.

కొత్తగా మంత్రులు నియామకంతో పంజాబ్ మంత్రివర్గ సభ్యుల సంఖ్య 13నుండి 16కు పెరిగింది. [illegible] మంత్రితోసహా సహాయమంత్రితోసహా మంత్రులు నలుగురు సహాయమంత్రులు. ముగ్గురు డిప్యూటీమంత్రులు ఉన్నారు.

సరిహద్దు సమస్యపై 'తిరుగుబాటు'

కొల్లాపూర్, డిసెంబర్ 4 (పి.టి.ఐ.)

మహారాష్ట్ర-మైసూర్ సరిహద్దులో మహారాష్ట్రులకు జరిగిన అన్యాయాన్ని ప్రతిఘటిస్తూ "తిరుగుబాటు" చేయవలసినదిగా సంపూర్ణ మహారాష్ట్ర సమితి వారు పిలుపునిచ్చారు.

'పెకింగ్‌కు మన రాయబారిని పంపడానికిది అదనుకాదు'

లోక్ సభలో ప్రధాని ఇందిర ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (పిటిఐ, యుఎన్ఐ)

పెకింగ్ ప్రభుత్వంతో దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకోవడం మన కేంద్ర ప్రభుత్వానికి ప్రయోజనకరం అగుగుణం కాదని ఇందిరాగాంధీ నేడు లోక్ సభలో ప్రకటించారు.

చైనా ఇటీవల ప్రవర్తన దృష్ట్యా ఆదేశంతో దౌత్యసంబంధాలను ఎడుకు తెగతెంపులు చేసుకోలేదని శ్రీ అమియలోన్ ప్రశ్నించగా ప్రధాని పై విధంగా సమాధానం ఇచ్చారు.

పెకింగ్‌కు రాయబారిని పంపడానికిది "సరియైన సమయం కాదని" ప్రధాని అన్నారు

రాయబారుల నియామకం సంబంధాల మెరుగుదల దృష్ట్యా కాని చేయడానికే ప్రభుత్వం అట్టి నిర్ణయం తీసుకొన్నది అని శ్రీ ఆర్. ఉమాబాధ్ ప్రశ్నించారు.

కొందరు ప్రతిపక్ష సభ్యులు తన ప్రశ్నకు అవరోధం కల్పించగా "మీకు సహనం పోవచ్చు కాని ఇది మా పార్టీ వైఖరి" అని అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఉమాబాధ్ అన్నారు.

పెకింగ్‌తో దౌత్యసంబంధాలు తెగతెంపులు చేసుకోవాలని సమితిలో తమకు ప్రాతినిధ్యాన్ని వదలివేసే అభిప్రాయమితిలో తమ ప్రాతినిధ్యాన్ని మనం బలపరుచుకోవాలని శ్రీ ఆర్. కె గుప్త ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ భగత్ అన్నారు.

తమకు మసీదులు, దేవాలయాలు, గురుద్వారాల విధ్వంసం గురించి శ్రీ యుతులు ఓంకార్ లాల్ చేశ్వా, అమర్ సింగ్ సోహగల్ ప్రశ్నలు లేవనెత్తగా నిరసన తెలుపడం జరిగిందని మంత్రి అన్నారు.

దౌత్యసంబంధాలు రద్దుచేసుకోవడం నిరసన తెలుపడానికి ఒక పద్ధతి కాదని శ్రీ అమియలోన్ ప్రశ్నించగా అదిమన దీర్ఘకాలిక ప్రయోజనాలకు అనుగుణం కాదని ప్రధాని అన్నారు.

పెకింగ్‌లో రాయబార కార్యాలయ సిబ్బందిపై చైనీయుల దౌర్జన్య చర్యలనుగురించి ప్రశ్నించగా వారి ప్రవర్తన మనవట్లనే కాకవారితో సన్నిహితమైతి కలిగివున్న వారిపట్ల సైతం "అర్థంచేసుకోవడానికి వీలు లేనిరీతిలో ఉన్నదని ప్రధాని అన్నారు. చైనాలో జరుగుతున్నది" సంస్కృతిగారు. విప్లవము కాదు". అని ప్రధాని అన్నారు.

చైనా ప్రభుత్వాన్ని గుర్తించవలసిందన్న శ్రీ పి. కె. దేవ్ సూచనను ప్రధాని విరాకరించారు.

ఈ విషయం చర్చించడం జరిగిందనీ రెండు వైపుల సిద్ధాంతాన్ని చైనా చవాన్ రెండు అంగీకరించడమే కాదు అని ప్రధాని వివరించారు.

చైనాకు మనరాయబార కార్యాలయం ఉండడం అవసరమా అని ప్రశ్నించగా, అక్కడ మన ప్రతినిధి ఎవరో ఒకరు ఉండడం ప్రయోజనకరమని ప్రధాని అన్నారు.

"అన్నిదేశాలకు ప్రాతినిధ్యం" అనే మాటాన్ని పురస్కరించుకొని ఐక్యరాజ్యసమితిలో చైనా ప్రాతినిధ్యాన్ని మనం బలపరుచుమన్నామని శ్రీ ఆర్. కె గుప్త ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ భగత్ అన్నారు.

చైనాలోమసీదులు, దేవాలయాలు, గురుద్వారాల విధ్వంసం గురించి శ్రీ యుతులు ఓంకార్ లాల్ చేశ్వా, అమర్ సింగ్ సోహగల్ ప్రశ్నలు లేవనెత్తగా నిరసన తెలుపడం జరిగిందని మంత్రి అన్నారు.

దౌత్యసంబంధాలు రద్దుచేసుకోవడం నిరసన తెలుపడానికి ఒక పద్ధతి కాదని శ్రీ అమియలోన్ ప్రశ్నించగా అదిమన దీర్ఘకాలిక ప్రయోజనాలకు అనుగుణం కాదని ప్రధాని అన్నారు.

వివాదాల పరిష్కారానికై యుద్ధాలకు దిగటంతగదు

ఇండియా వైఖరిని ప్రశంసిస్తూ లావోస్‌రాజు అభిభాషణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (పి.టి.ఐ)

లావోసు సహజాగ్ వర్ధన గౌరవార్థం ఢిల్లీ, ఎర్రకోట వద్ద నేడు సన్మానం చేసారు "ఇండియా శాంతి కాముక దేశం" అని రాజు ప్రశంసించారు.

వివాదాల పరిష్కారానికై యుద్ధాలకు దిగడాన్ని ఇండియా [illegible] తమదేశ లావోసు కూడా [illegible] [illegible] లావోసు [illegible] [illegible] (అ.వృద్ధి [illegible] అయిన [illegible] [illegible] లావోసు [illegible] ఢిల్లీ మేయర్ శ్రీ [illegible] ఎలాగుగుప్తా విశ్వాసం [illegible] పంపారు.

ప్రధానిఇందిరాగాంధీ మాట్లాడుతూ భారత-లావోసు సంబంధాలు బుద్ధభగవానుని కాలంనుండి వస్తున్నాయనీ, సాంస్కృతికంగా ఉభయదేశాల మధ్యా ఎంతో సన్నిహితత్వం ఉన్నదని అన్నారు

అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా ఇండియా లావోసుకు సహాయ [illegible] గందని ఆమె హామీ ఇచ్చారు

లావోసు [illegible] ఢిల్లీ మేయర్ శ్రీ [illegible] ఎలాగుగుప్తా విశ్వాసం [illegible]

హర్యానాలో మేనెలలో మధ్యాంతర ఎన్నికలు

చండిగఢ్, డిసెంబర్ 4 (పి.టి.ఐ)

మే 6వ తేదీనగాని 12వ తేదీనగాని హర్యానాలో మధ్యాంతర ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ శాసనసభ్యులు నిర్ణయించినట్టు ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎస్. పి. సేన్ వర్మ నేడు ఇక్కడ తెలిపారు.

1968 మే 6వ తేదీకి మించి హర్యానాలో రాష్ట్రపతి పాలన కొనసాగదనే అభిప్రాయంతో అవిరళంగా నిర్ణయించామని అయన తెలిపారు.

హర్యానా గవర్నర్ శ్రీ బి ఎస్. చక్రవర్తి తోటి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతోటి చర్చలు జరిపి నిర్ణయం గైకొన్నారు.

హింసాయుతంగా శ్వేతజాతీయులకు ప్రతిఘటన

నీగ్రోలకు క్యాథలిక్ మతగురువు విజ్ఞప్తి

న్యూయార్క్, డిసెంబర్ 4 (ఎ.ఎస్.పి)

శ్వేతజాతీయులు జరుపుతున్న దాడులకుండి తమను కాపాడుకోవడానికై నీగ్రోలు హింసాయుత పోరాటానికి సిద్ధంకావలసివచ్చినదని శ్వేతజాతీయుడైన క్యాథలిక్ మతగురువు జాన్స్ బ్రాగా అన్నారు

ఆయుధధారియైన నీగ్రోను "పాపాత్ము" అని ప్రకటిస్తానని ఆయన చెప్పారు.

ఇక్కడ విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తూ గత రాత్రి ఆయన పై విధంగా చెప్పారు.

బెంగాల్‌లో నేడు విద్యార్థుల సమ్మె

కలకత్తా, డిసెంబర్ 4 (పి టి ఐ)

విశ్వవిద్యాలయాల ప్రాంతంలో పోలీసులు జరిపిన అత్యాచారాలకు నిరసనగా రాష్ట్రంలోని విద్యార్థులు యావన్మంది నేడు సమ్మె జరపాలని విద్యార్థి సంఘాల కేంద్రసంస్థలు నేడు విజ్ఞప్తి చేసారు

విద్యార్థి సమూహాలను చెదరగొట్టడానికై విశ్వవిద్యాలయ ప్రాంతంలో నేటి మధ్యాహ్నం పోలీసులు బాష్పవాయువు ప్రయోగించినందుకు నిరసనగా విద్యార్థులు పాల్గొనకుండా వారు పనికి వెళ్లిన ఆ పాఠశాలలు సంస్థలు సమ్మెకు పిలుపు నిచ్చాయి

పశ్చిమ బెంగాల్ లోని పాఠశాలలు కళాశాలల విద్యార్థులు యావన్మందీ ఆ సమ్మెలో పాల్గొనాలని ఆ సంస్థలు విజ్ఞప్తి చేసాయి

కలకత్తాయూనివర్సిటీ ప్రాంతాలలో విద్యార్థుల సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు నేడు బాష్పవాయు ప్రయోగం జరిపారు.

విద్యార్థులు తమపై రాళ్ళు బాంబులు రాళ్లు విసిరిన విమ్మటనే తాము బాష్పవాయు ప్రయోగం జరిపినట్టు పోలీసులు తెలిపారు.

"నిరసనవారం" జరపవలసిందిగా తొమ్మిది జామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపు ఇచ్చాయి.

ఐక్యసంఘటన మంత్రివర్గం బర్తరఫ్ పట్ల నిరసనగా సభ జరపవలసిన్నై విద్యార్థులు యూనివర్సిటీ ఆవరణలో సమావేశమైనారు

గాయపడిన విద్యార్థి మృతి

నవంబర్ 24వ తేదీన మిర్జాపూర్ వద్ద జరిగిన కాల్పులలో గాయపడినవిద్యార్థి నేటి ఉదయం ఇక్కడ మరణించాడు.

పరీక్షల బాయ్‌కాట్

కృష్ణగర్, ఐక్యసంఘటన మంత్రివర్గం బర్తరఫ్‌పట్ల నాడియా జిల్లాలో నిషేధాజ్ఞల అమలుపట్ల నిరసనగా ఇక్కడి పాంచేరీ సంస్థ విద్యార్థులు అర్ధసంవత్సర పరీక్షలను బాయ్‌కాట్ చేసారు.

యుగోస్లావ్ పట్టణంలో తిరిగి భూకంపం

బెంగ్రేడ్, (యుగోస్లావియా) డిసెంబర్ 4 నిన్న ఇక్కడ మరో 8పాయింట్ల భూకంపం సంభవించినది.

గత గురువారం కాటిక్ ప్రభుత్వంలో సంభవించిన భూకంపం ఫలితంగా నేడుగురు మరణించడంతో 40 మంది గాయపడడం జరిగింది.

మధుపానీయాలకు-రుచికరమైన భోజనానికి
మైకడా బార్
అండ్
రెస్టారెంట్
ఆషియానా హోటల్
లేక్‌హిల్‌రోడ్ హైదరాబాద్-22

పంచాంగం

మంగళవారం - డిసెంబర్ 5

స్వస్తిశ్రీ చాంద్రమాన ప్లవంగనామ సంవత్సర మార్గశిర శుక్ల తదియ ఉదయం గం 11-08 నిం॥ వరకు తదుపరి పంచమి తిత్తిరాత్రి పాయంత్రం గం 5-21నిం॥ వరకు తర్వాత శ్రవణం నక్షత్రం రాత్రి గం 8 28 నిం॥ నుండి గం॥ 9-58 నిం॥ వరకు

ఉదయము ఏకొత్త ప్రయత్నములకూ శుభము కాదు.

ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములు స్వీకృతులవడం కీకారంగ సంబంధి విషయములు వ్యాపార సంబంధ విషయములు బంధుమిత్రుల సుఖ సమాచార శుభ ఫలితముల నీయజాలవు.

మధ్యాహ్న పాయంసమయములు బహిరంగసభలకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్వీకృతులవడం కూ, వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు, భూములు కొనుగోలుచేయుటకూ శుభము.

వ్యాపారరంగం- వేడి బంగారములు స్టాకులు, చేర్లు యథాతథముగా కొందును. మూనెలు మూనెగింజలు, ప్రత్తి. ఆనపకాయ, ధర హెచ్చును

ఆంధ్రభూమి

మంగళవారం, 5 డిసెంబర్ 67

యూనివర్సిటీ ఆర్థిక ఇబ్బందులు

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్థిక ఇబ్బందులలో ఉన్నదని అధ్యాపకులు సిబ్బంది వేతనాలు చెల్లించడానికి ఏడు లక్షల రూపాయల ఓవర్ డ్రాఫ్ తీసుకోవలసివచ్చినదన్న వార్త అత్యంత విచారకరమైనది. యూనివర్సిటీకి ప్రభుత్వం ఇవ్వవలసిన ఏకమొత్తపు గ్రాంటును ఇవ్వనందున ఈ పరిస్థితి ఏర్పడినది.

ఇటువంటి పరిస్థితి ఏర్పడినదంటే ప్రజలలో కొంత అలజడి కలగడం సహజం. ఉస్మానియా మన రాష్ట్రంలోని పెద్దయానివర్సిటీయేగాక రాజధానిలో ఉన్నది అది ఈ స్థితికి రావడానికి కారణమేమిటి? నిజంగా లోపం ఎక్కడ ఉన్నది?

రాష్ట్ర ప్రభుత్వఆర్థిక పరిస్థితి కూడా బాగా లేదు గనుక యూనివర్సిటీకి ఇవ్వవలసిన గ్రాంటు ఇవ్వలేని స్థితిలో ఉన్నదని వివరించబూనడం సమర్థనీయంకాజాలదు అదేదో పాకు చెప్పడమే అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందులు లేవనికాదు కాని యూనివర్సిటీకి ఏడు లక్షలు కూడా ఇవ్వలేని దివాళా స్థితిలో లేదుకదా? అదేమంత పెద్ద మొత్తము కాదు ప్రధాన మంత్రి ఒకసారి రాష్ట్రానికివస్తే ఆమెకు స్వాగతమివ్వడానికి భద్రత కల్పించడానికి రాష్ట్రం కొన్ని లక్షల రూపాయలు కర్చు చేస్తుంది పొదుపు చేయదలచుకుంటే ఇటువంటి అంశాలు ఎన్నో ఉన్నాయి

ఇటువంటి కర్చును తగ్గించి పొదుపు చేయాలే కాని యూనివర్సిటీనిధులలో కోత పెట్టడం సమంజసంకాదు రాష్ట్రంలో మనకు మూడు యూనివర్సిటీలు ఉన్నాయి ఏడుకొండలవాని కృపవల్ల తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీకి నిధుల కొరత లేదు. ఆంధ్రా యూనివర్సిటీకి కూడా నిధులకొరత లేదు.

ఉస్మానియా యూనివర్సిటీలో బహుశా నిబ్బంది అధికంగా ఉండవచ్చు అదొకటి వృక్షంవలె శాఖోపశాఖలుగా వ్యాపించి ఉండవచ్చు అందుచేత కర్చు ఎక్కువగా ఉంటూ ఉన్నటయితే ఒక కమిటీని నియమించి ఒక క్రమపద్ధతి ప్రకారం దానిని సరిదిద్దవచ్చు ఎవరినీ నొప్పించకుండా ఈపని చేయవచ్చు. ఇందు నిమిత్తం ఒక దక్షతగల కార్యక్రమాన్ని వేసుకోవచ్చు

కాని ఇవ్వవలసిన ఏకమొత్తపు గ్రాంటును నిధులులేవన్న నెపంతో ఆపివేయడం సబబుకాదు నెలా రెన్నెళ్ల వరకు యూనివర్సిటీ ఈ ఇబ్బందులను అధిగమించవచ్చు దానికి 25 లక్షల మేరకు సెక్యూరిటీలు ఉన్నాయి వాటిలో నుండి సొమ్ముతీసుకోవచ్చు. కాని ఇవన్నీ తాత్కాలికపరాలు తీర్చగలవేకాని హేతుబద్ధంగా సమస్యను పరిష్కరించవు.

యూనివర్సిటీ ఆర్థికస్థితి గురించి ప్రభుత్వము యూనివర్సిటీ కూడా ప్రజలకు పూర్తి వివరాలు తెల్పడం బాగుంటుంది ఇదేదో ఇద్దరు పైవేటి వ్యక్తుల మధ్య తగాదా కాదు ఇది ప్రజలకు సంబంధించిన విషయం నిజపరిస్థితి ఏమిటో తెలుసుకునే అధికారం వారికి ఉన్నది బ్యాంకులు, భీమాకంపెనీల కంటే ఈ రెండూ ఎక్కువ సామాజిక నియంత్రణ కింద ఉన్నాయి

ఒక వర్తమాన దేశ అవసరాలకు అనుగుణంగా వ్యవహరించాలన్న నియంత్రణకు లోబడి యూనివర్సిటీకి స్వతంత్రాధికార ప్రతిపత్తి ఉండాలి యూనివర్సిటీలు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఉపాంగాలుగా మారాయి యూనివర్సిటీపై ప్రభుత్వానికి అజమాయిషీ అధికారం ఉండకూడదని మావాదంకాదు. రెండూ కలిసి సమాజ సంక్షేమానికై కృషి చేయాలి ఈ రెండిటి మధ్య సరిహద్దులు ఎలా ఉండాలో నిర్ణయించడం చాలా కష్టసాధ్యమైన విషయం దుర్గాప్రసాదు గారు తమ దేశంలో దీన్ని గురించి ఎవరూ పట్టించుకోకపోవడం ఆలోచించడం లేదు

యూనివర్సిటీ [illegible] స్వయంప్రతిపత్తి కలిగి ఉండాలి అమెరికాలో కొన్ని యూనివర్సిటీకు భూమి ఉన్నది అక్కడ విద్యార్థులకు దానాలు కొన్ని [illegible] ఎకరాల భూమిని [illegible] యూనివర్సిటీకి [illegible] అనే పరిణామం [illegible] కూడా [illegible] యూనివర్సిటీకు [illegible] విద్యాలయాలకు ఇలాటి ఏర్పాటు [illegible]

యూనివర్సిటీ [illegible] విద్యా సంబంధిగాలుగా [illegible] అనుసరించకూడదు [illegible] మన స్వభావాయ [illegible] భూమి లేని మాట [illegible] యూనివర్సిటీకు [illegible] మార్గాలు ఏర్పాటుచేయడానికి [illegible] ఉండరాదు [illegible] ఏర్పాటు జరగి ప్రభుత్వానికి యూనివర్సిటీకు కూడా బాధలేకుండాపోతుంది ఊరు కేవేసిన చెడిపడానికి అదలు నిర్మాణాత్మకంగా ఆలోచించాలి

ఈలోగా రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీకి సత్వర ఆర్థిక సహాయం అందజేయాలి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎలా ఉన్నా ఏకమొత్తపు గ్రాంటు మాత్రం ఇచ్చితీరాలి.

ఇ.యస్.ఐ పథకానికి కేంద్ర విరాళానికై అన్నాదురై అభ్యర్థన

(చెన్నపురి, డిసెంబర్ 4 యు.పి.ఎస్.)

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్ కేంద్ర ప్రభుత్వంవారి ఆజమాయిషీలో నిర్వహించబడుతున్నా. కేంద్రం నుండి ఆర్థికసహాయం యేమీ లభించటం లేదని అధికవ్యయ ప్రయాసలతో కూడిన ఉద్యోగుల వారి కుటుంబాల ఆరోగ్యం పాటుపడే ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న విరాళానికి సమానంగా కేంద్రం గూడా విరాళమివ్వటం అవసరమని, గతవారం అయిన వరంలో ఇ.యస్ ఐ పై ధ్యాలయాన్ని ప్రారంభిస్తూ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై వెల్లడించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖామంత్రి శ్రీ యస్. వి. ధరన్ ప్రసంగిస్తూ ఇ యస్ ఐ పరకం క్రింద ఉద్యోగులకేగాక వారి కుటుంబాలకు కూడా ఇక పై వైద్య సౌకర్యాలు కల్పించబడుతాయని వీరికి అది వరలో కేవలం కొంత వేతనంగా వైద్య సౌకర్యాలు కల్పించబడుతాయని ఇక ఇక వేతనంగా కూడా వారికి సౌకర్యాలు దొరకుతాయని చెప్పడింపారు. ఈ కొత్త సౌకర్యం అరుణతా మంజరి వైద్యసౌకర్యాలు అందుతాయని ఇందుకు 179లక్షల రూపాయలు వ్యయమౌతుందని అయితే 1150 కొత్త ఉద్యోగాలు కల్పించబడుతాయని అయన అన్నారు.

ప్రభుత్వంతో చర్చలకు మధ్యప్రదేశ్ బందిపోటు ముఠా సంసిద్ధత సూచన

భూపాల్ డిసెంబర్ 4 (యుపిఎస్)

చంబల్ లోయ ప్రాంతం తరచుగా ఎదుర్కొంటున్న బందిపోటు దొంగల సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వంతో సహకరించటానికి మధ్యప్రదేశ్ బందిపోటు దొంగలు సిద్ధమని మాధవ్ సింగ్ తన సంసిద్ధతను ప్రకటించినట్లు వెల్లడైంది ఈ విషయంగా చర్చలు జరగాలని ప్రతిపాదించు పంపవలసిందని కోరుతూ అతడు ముఖ్య ప్రత్యేక ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్ సింగ్‌కు గ్వాలియర్ జైలు నుండి మరికొందరు రాజకీయ ప్రముఖులకు లేఖలు పంపించటం జరిగిందని ఆ లేఖలో అతడు "దేశద్రోహులైన షెడ్ అల్లుల్లా వంటి వారితోను శత్రువులైన పాకిస్తాన్ లాంటి దేశాలతోనూ భారత ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నప్పుడు మాదంటి దేశభక్తులతో చర్చలు ఎందుకు జరపకూడదని ప్రశ్నించాడని తెలుస్తున్నది.

తమ సమస్యను పరిష్కరించాలని తమ స్వార్థంకోసం దోపిడీలు దొంగతనాలు చేయడంలేదు. ఎవరెవరో చేసిన తప్పులకు దుష్ఫలితాలని తమకు అంటగట్టారని చేస్తున్నారని. చంబల్ ప్రాంత ప్రజలు వారివలన మునిగిపోగా రెండువిధాలైన బాధల్ని ఎదుర్కొనవలసివచ్చిందని ఒకవైపు పోలీసు అణచి వేయడంకోసం మరొకవైపు విప్లవోద్యమ శక్తులవల్ల ఈ రెండిటిమధ్య ప్రజలు నలిగిపోతున్నారని ఆ లేఖలో మాధవ్ సింగ్ వివరించాడని, తమసమస్యకు పరిష్కారమార్గం కనుగొనవలసిందిగా ప్రభుత్వం చేస్తున్న అభిరామైన వ్యయకారణంగా జరుగుతున్న అమితమైన నష్టం, ప్రజలకు పోలీసులకాధికి తప్పిపోతాయని స్పష్టపరచాడని తెలుస్తున్నది.

హనుమకొండ సమితి గ్రామాలలో అధికోత్పత్తి ఉద్యమం

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, డిసెంబర్ 4

హనుమకొండ పంచాయతి సమితి పరిధిలో ఖరీఫ్ పంట కాలంలో కొత్తగా 1610 ఎకరాల తక్కువభూమిలో అధికోత్పత్తి ఇచ్చే పరిజ్ఞానం పంచడం జరిగింది

పాలకుర్తి గ్రామంలో జి. ఆర్-8 రకం వరి విత్తనాలనేసిన భూమిలో ఎకరానికి 48 బస్తాలు అత్యధికంగా గ్రామంలో ఆయన్. ఐ రకం విత్తనాలు వేసిన భూమిలో ఎకరానికి 38 బస్తాలు కొమ్మాల గ్రామంలో పి టి 27 రకం విత్తనాలు వేసిన భూమిలో ఎకరానికి 28 బస్తాల దిగుబడులు వచ్చినవి

దొంతి గ్రామం విద్యా కమిటీ ఎన్నికలు

నడికుడి డిసెంబరు 4

పల్నాడులోని జాలూరు దొంతి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో శ్రీ బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యా కమిటీకి జరిగిన ఎన్నికలలో కమిటీ కార్యవర్గాన్ని ఈ క్రింద ఎన్నికైనారు అధ్యక్షుడు రాజారెడ్డి రెడ్డి శ్రీ యం. రామారావు కార్యదర్శి శ్రీ యం కాశయ్య కోశాధికారి శ్రీ వి నారాయణయ్య శ్రీయుతులు శ్రీయుతులు చిగుళ్ల నాయ్య గారు వెంకటయ్య కొలి చాల వెంకటయ్య సభ్యులుగా రావు చేలి యం బలరామయ్యగారు పి వీరయ్యగారు పి హనుమంతరావు శ్రీ రాజారావు గౌడ్ తాటి రాజయ్య శ్రీ పి వర్ధన్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

ఉథాంట్ విజ్ఞప్తికి సైప్రస్, గ్రీస్, టర్కీల అంగీకారం

న్యూఢిల్లీ సమితి. డిసెంబర్ 4 (రాయిటర్)

సైప్రస్ సమస్య పరిష్కారానికి అవరోధంగా నిలచిన అంశాలపై అంగీకారాన్ని పొందించ దానికి తాను పంపిస్తున్న కృషిలో సహకరించ గలమని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు సైప్రస్ గ్రీస్, టర్కీలు అధికారికంగా తెలియ చేశాయి.

శాంతి పరిరక్షణకు తక్షణ చర్యలు అవసరమన్న ఉథాంట్ హెచ్చరికపై సత్వర పై మూడు దేశాల ప్రభుత్వాలు హర్షం వ్యక్తం చేశాయి.

గ్రీస్, టర్కీ ప్రభుత్వాల మధ్య జరిగిన రాజీ ఒప్పందాన్ని సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ ఇంతవరకు అంగీకరించలేదు. కాబట్టి, సైప్రస్ మంది సముఖమైన సమాధానం కొరకు ప్రధాన కార్యదర్శి ముఖ్యంగా ఎదురు చూస్తున్నట్టు తెలిపించినది.

సైప్రస్ విశేషాధికార సంస్థతిను ఉథాంట్‌కు గతరాత్రి అందిన లేఖలో సమితి ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి నిర్మాణాత్మక ధోరణిలో ఉన్నదని ప్రకటించి ఉన్నారు.

"మీ విజ్ఞప్తి మాకు హర్షదాయకమైనది. దానిని మేము అంగీకరిస్తున్నాము. దాని ప్రకారం సత్వర చర్యలు గైకొనడానికి సంసిద్ధంగా ఉన్నాము." అని గ్రీక్ ప్రధాని కాన్‌స్టాంటైన్ కారమాన్లిస్ ఉథాంట్‌కు పంపిన లేఖలో తెల్పారు.

ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తిని త్వరితగతిగా అమలులోకి తెస్తానని తమ దేశం సిద్ధంగా ఉన్నదని టర్కీ ప్రధాని సులేమాన్ డెమిరెల్ లేఖలో తెలియ చేశారు.

సైప్రస్‌లోని సమితి పరిశీలకుల బృందం అధికార పరిధిని విస్తృత పరచడం నిరాయుధీకరణ కార్యక్రమాల పర్యవేక్షణ సైప్రస్‌లోని తుర్కిష్ జాతీయుల భద్రతకు రాజకీయ ముఖ్యమైనవనీ శాంతి భంగం వాటిల్లకుండా నివారించడానికి సైప్రస్ చర్యలు తోడ్పడ గలవని టర్కీ ప్రధాని చెప్పారు.

ఇది ఇలా ఉండగా, సైప్రస్ సమస్య పరిష్కారానికి రాజీ సంప్రదింపుల కోసం వచ్చిన అమెరికా అధ్యక్షుని ప్రత్యేక దూత సైరస్ వాన్స్ మకారియోస్‌తో మూడు రోజులు చర్చలు జరిపిన అనంతరం గతరాత్రి గ్రీస్ రాజధాని ఏథెన్స్‌కు బయలు దేరారు. రాజీ ప్రతిపాదనలపై సైప్రస్ అధ్యక్షులను పరిష్కరించడంలో ఆయన యత్నాలు ఫలించినట్లు కనపడడంలేదు. సైప్రస్ మకారియోస్‌తో తన చర్చలపై వ్యాఖ్యానించ దానికి నిరాకరిస్తూ, శాంతి పరిరక్షణ కార్యం కాగల దనే ఆశిస్తున్నాను అని అన్నారు.

అఖిలభారత సత్యసాయి సేవా సమితిశాఖ ఏర్పాటు

హైదరాబాద్ డిసెంబర్ 4

అఖిలభారత్‌లో భగవాన్ శ్రీ సత్యసాయిసేవా సమితి శాఖ ఏర్పాటైనది, ప్రతిమాసం తొలి ఆదివారం నాడు ఇక్కడి ఫలక్‌నుమా వ్యాయామశాలలో సత్సంగం, భజన జరుగుతుంది. డిసెంబరు 8 ఆదివారంనాడు సికింద్రాబాద్ సత్యసాయిసేవా సమితి సభ్యులు ఇక్కడ భజన ప్రారంభోత్సవం గావించారు. స్వామి గడచిన దీపావళి రోజున హైదరాబాద్‌లో బృందావనం లో ఇచ్చిన సందేశం టెప్‌రికార్డుమ వినిపించారు.

అకాశవాణి కార్మికుల కార్యక్రమ సలహా సంఘ సమావేశం

హైదరాబాద్ డిసెంబర్ 4

హైదరాబాద్ ప్రాంతంలో కంటె విజయవాడ ప్రాంతంలోని పరిశ్రమలలో అకాశవాణి కార్మికుల కార్యక్రమానికి అధిక ప్రచారం లభించిందని ఈ వేళ 1967 డిసెంబర్ 2వ తేదీన ఇక్కడి జరిగిన విజయవాడ, హైదరాబాదు కేంద్రాల శాఖలకు అకాశవాణి కార్మికుల కార్యక్రమ సంయుక్త సలహాసంఘ సమావేశంలో సభ్యులకు తెలియచేశారు. ఈ రెండు ప్రాంతాలలోనూ ఇంటింటికీ వెళ్ళి విచారించిన మీదట ఈ విషయం వల్లడి అయింది. అంతేకాక ఈ కార్యక్రమాన్ని ప్రసారిస్తూ విజయవాడ అకాశవాణి కేంద్రానికి రోజుకు దాదాపు 50 ఉత్తరాలువస్తున్నాయి కొందరు సోమవారం కార్మికుల దగ్గర ట్రాన్సిస్టర్ రేడియోలు ఉండడంవల్ల అందరికీ కలిపి రేడియోలు పంపాటు చెయ్యాలనే కార్యక్రమంలో మార్పులు వస్తున్నాయనీ ఈ విషయమై త్వరలోనే ఢిల్లీలో గోష్ఠి జరుగుతుందనీ, దేశంలో వివిధ ప్రాంతాలనుంచి వచ్చే నిపుణులు ఈ గోష్ఠిలో పాల్గొంటారనీ వారు ఈ విషయం పర్యవసానంగా పరిశీలిస్తారనీ ఈ సమావేశంలో తెలియచేయబడింది కార్మికులకు సంబంధించిన వ్యాయకాస్త్ర వ్యవహారాలన్నీ వివరిస్తూ వెలవెలా వాల్గాబాణి ప్రసారాలని ఒక సభ్యుడు చేసిన సూచనపై పరిశీలన జరుగుతోంది. కార్మికుల కార్యక్రమంలో ఎనిమిది భాగాలుగా ప్రసారం అయిన వాటికు ప్రచారం కలిగించిన కారణంగా ఈ కార్యక్రమంలో "కాలకన్య" అనే మరొకటి ఎనిమిది. భాగాలుగా ప్రసారం చెయ్యాలని ఉద్దేశిస్తున్నారు.

వివిధ ప్రభుత్వ సంస్థలు, శాఖలు అందచేసే సమాచారం ఆధారంగా "అభివృద్ధి నివేదిక" రూపొందించి ప్రత్యేక కార్యక్రమం క్రింద ప్రసారం చేస్తారు పారిశ్రామిక రంగంలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివిధ అంశాలు ఈ కార్యక్రమంలో వివరిస్తారు.

ఇతర సభ్యులతోపాటు అకాశవాణి విజయవాడ కేంద్రం డైరక్టర్ శ్రీ అప్పాక్ సుబ్బన్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

మహారాష్ట్రమంత్రివర్గం రాజీనామా చేయాలని ప్రతిపక్షాల సూచన

న్యూఢిల్లీ డిసెంబర్ 4 (యు.పి.ఎస్)

విదర్భ ప్రాంతానికి సంబంధించిన అత్యవసర సమస్యలు పరిష్కారం మందగమనంతో సాగుతున్నందుకు విదర్భ ప్రాంతానికి సంబంధించిన ప్రతిపక్ష సభ్యులు ప్రాంతీయ సమస్యల పట్ల శ్రద్ధ లేదని కొనటం పొరబాటని విదర్భ సమస్యల కంటే ముందు మహాజన్ కమిషన్ నివేదిక శీఘ్రగతిన పరిష్కరించడం అవసరమని మహారాష్ట్ర శాసన సభలోని ప్రతిపక్షనాయకుడు శ్రీ కె యస్. దుబుప్ యు.పి యస్. విలేకరి జరిపిన ప్రత్యేకఇంటర్వ్యూలో వెల్లడించారు. విదర్భ సమస్యలపై వెంటనే దృష్టిని కేంద్రీకరించకోవడంకు కారణం సంపూర్ణ మహారాష్ట్రసమితివర్గం ఖండిస్తున్నదని. ఆయన తెలిపారు.

మహాజన్ కమిషన్ వారి నివేదిక పత్రికాపాఠకులతో కూడుకునివున్నదని కాన్ని మహారాష్ట్రులపై దుర్భ్రమయమని చారణం కాదు ప్రజల ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యపై కేంద్రీకరించ రేయటానికి కృషి చేస్తున్నామని శ్రీ దుబుప్ వెల్లడించారు.

అధికారంలోవున్న వర్గం కేంద్రంపై కాంగ్రెసియమైన ఒత్తిడి తీసుకువస్తే నేగాని మహారాష్ట్రులకు న్యాయం చేకూరదని శ్రీ దుబుప్ తెలిపారు.

కాంగ్రెసియమైన ఒత్తిడి అనగా మా అభిప్రాయం ఏమిటి అని అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఉన్న పాటున రాజీనామా ఇచ్చి, ప్రభుత్వ కార్యక్రమాలాపాల్ని స్థగింపజేయాలని దేశంలో కాంగ్రెస్ అధ్యక్ష మెజారిటీలో ఉన్న కొద్ది రాష్ట్రాలలోనూ మహారాష్ట్ర ఒకటని మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రివర్గం ఉన్నపాటున రాజీనామా చేయటం అవసరమే కేంద్ర తీవ్రంగా ఆందోళన చెడుతుందని అన్నారు.

సరిహద్దు సమస్యలు సామరస్యంగా పరిష్కరించ బడకపోతే రాష్ట్రమంత్రివర్గం రాజీనామా చేయటం అవసరమని శ్రీ దుబుప్ ఉద్ఘాటించారు.

కామారెడ్డి సమితి బడ్జెటు మోదం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, డిసెంబర్ 4

కామారెడ్డి పంచాయతి సమితి అర్థిక సమస్యల స్థాయి సమాలోచన సమావేశము సమితి అధ్యక్షులు శ్రీ దేమి రాజిరెడ్డి అధ్యక్షతన జరిగి 1968-69 సంవత్సరపు రూ. 7,08,861/- ల బడ్జెటు అంచనాలను, మరియు 1967-68 సవరించబడ్డ బడ్జెటును మరియు సమితి పరిధిలోని పంచాయతీ సంఘాల పద్దులను ఎక్కువ ప్రాధాన్యత యిస్తూ రూ. 86,211/-లను మంజూరుచేశారు.

పెంబర్తి గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, డిసెంబర్ 4

జనగామ పంచాయతి సమితిలోని పెంబర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం మరియు భవనానికి వరంగల్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ పి. రత్నారెడ్డి గారు శనివారం ప్రారంభోత్సవం చేశారు పంచాయతీభవన ప్రారంభోత్సవంలకు జనగామసమితి అధ్యక్షుడు శ్రీ పరిపాలి అధ్యక్షత వహించారు సభలో కాసాన మండలి అధ్యక్షుడు శ్రీ ముత్తారెడ్డి సమక్షించారు పెంబర్తి గ్రామసర్పంచ్ శ్రీ సెన్నా రెడ్డి వందనసమర్పణ చేశారు.

వియత్నాం యుద్ధంవల్ల అమెరికాకు ఏటా 3 వేల కోట్ల డాలర్ల వ్యయం

మాస్కో, డిసెంబర్ 4

వార్సా ప్రతిపత్తులు తదితరవారికి ఎవరికైనా వియత్నామ్ యుద్ధంకోసం అమెరికా కొన్ని వందలకోట్లు డాలరు ఖర్చు చేస్తోందని తెలుస్తుంది. అమెరికన్ ప్రతినిధుల వార్తల ప్రకారం నేడు వియత్నామ్‌లో అమెరికన్ సైనిక ఖర్చు నెలకు 250 కోట్ల డాలర్లు అంటే సుమారు 3000 కోట్ల డాలర్లు అన్న మాట.

కొరియా యుద్ధంలో అమెరికా 1800 కోట్ల డాలర్లు ఖర్చుపెట్టింది 1940-64 సంవత్సరాలమధ్య అణుశక్తి రంగంలో అమెరికా 3600 కోట్ల డాలర్లు ఖర్చుచేసింది. మొదటి అణుబాంబును తయారు చేయడానికి అమెరికాకు 200 కోట డాలర్లు ఖర్చయింది.

మరో విధంగా పోల్చి చెప్పాలంటే మాంటియల్ ప్రదర్శనకు 100 కోట్ల డాలరు ఖర్చు అయింది

అలాగే 1968 సంవత్సరానికి పెంచిన బడ్జెటు అంచనాలపై 2600 కోట్ల డాలర్లకు సమానం. అంటే మొత్తం పెంచిన పై వ్యాయానికి పెంచిన ప్రభుత్వ యంత్రాంగానికి సంబంధించిన వ్యవస్థకు అయ్యే ఖర్చు వియత్నామ్ యుద్ధానికి అయ్యే ఖర్చుకంటే తక్కువ.

వియత్నామ్ యుద్ధంకోసం అమెరికా సంవత్సరానికి ఖర్చు పెట్టే 3000 కోట డాలర్లను వియత్నామ్ ప్రజలకు (వియత్నామ్ జనాభా 16 కోటి 60 లక్షలు) పంచిపెడితే తలా ఒక్కంటికి సంవత్సరానికి 1875 డాలర్ల చొప్పున ముడుతుంది. ఇది పేదరికంలో చాలా దేశాలలో తలఒక్కంటికి వచ్చే ఆదాయంకంటే ఎక్కువ అవుతుంది

వియత్నామ్‌కు ఇరుగు పొరుగులైన లాస్, యు ఆసియా దేశాలలో తలఒక్కంటికి వచ్చే జాతీయ ఆదాయం 150 250 డాలర్ల మధ్యన వుంటుంది.

వీటన్నిటినిబట్టి చూస్తే వియత్నామ్‌లో అమెరికా అనుసరించే విధానాన్ని "ఉన్మాదం" అనడం అతిశయోక్తి కాజాలదు.

నిజం చెప్పాలంటే పెరిగిపోతున్న ఈ వియత్నామ్ యుద్ధవుఖర్చు అక్కడి పాయుధ పోటీన్ని తగ్గించుకోవాలని నిర్ణయించిన వారికే అనుకోని ఆటంకం కలిగినట్లయింది. ఒక సంవత్సరం క్రితం అమెరికా రక్షణ మంత్రి రాబర్ట్ మెక్‌నమారా, వియత్నామ్ యుద్ధానికి పాలుకి 1200 కోట్లడాలర్లు ఖర్చు అవుతుందని అంచనా వేశాడు.

తరువాత పూర్వం రక్షణ మంత్రులు చేసినట్లుగానే అమెరికన్ యుద్ధకార్యాలయకార్యకలాపాలలో 'ఖర్చు-పొదుపు' అనే ఒక వ్యాపారసూత్రాన్ని ప్రవేశపెట్టాడు. ఆ సూత్రం ప్రకారం అయ్యే ఖర్చుకు తగిన ఫలితాలు కనిపించాలి

అయితే మాక్‌నమారాకు పట్టుబాటైనది ఏమిటి? వియత్నామ్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ పై జరిపే విమానదాడులకు సాలుకి 800 500 కోట డాలర్లు అవుతుందని అంచనా వేయబడింది అది "ఖర్చు" దానివల్ల, వచ్చే "ఫలితం" ఏమిటి? అమెరికన్ కాంగ్రెస్ కమిటీలో మాక్‌నమారా ఇచ్చిన అంచనాల ప్రకారం ఈ విమానదాడులమూలంగా ఉత్తర వియత్నామ్‌కు 32 కోట్ల డాలర్లు విలువగల అస్త్రశస్త్రాలు మేరకు

ఉత్తరవియత్నామ్‌పై అనవసరమైన బాంబులవర్షంమూలంగా అమెరికా గోల్పోయే రాజకీయ విలువు ప్రతిష్ఠలను కూడా ఈ "ఖర్చు" కాలంలో చేర్చాలని మేము అనలేదు.

పోర్టు దగ్గర విద్యాలయాన్ని పూర్తి అమెరికన్ ప్రతినిధి బృందంతో దేనినైనా కొనవచ్చునని పసిఫిక్ పరిష్కారానికై సమస్థితంతమైన కార్యనిర్వాణ మీదనే ఆధారపడి వుంటుందని అనుకుంటున్నాడు వియత్నామ్ యుద్ధాన్ని అయిన సమర్థత్వాన్ని స్థాయి తగ్గించి మాట్లాడుతున్నాడు అయినప్పటికీ వీరోచిత వియత్నామ్ ప్రజలు అమెరికన్ యుద్ధకార్యాలయపు ఖర్చుల వ్యవహారాన్ని తల్లకిందులుచేసి డాలరు విలువ కి వ్యతిరేకమైనదనే భావాన్ని గట్టి దెబ్బకొట్టారు. ధనవే అన్నిటినీ ఎలా సాధ్యత. కొనజాలదు. వియత్నామ్ యుద్ధంలో అమెరికన్ యుద్ధకార్యాలయం ఎన్ని వందల కోట్ల డాలర్లు ఖర్చు పెట్టిన పైనికి విజయాన్ని మాత్రం సాధించజాలదు. అది నిజం.

ఉత్తరాలు

కె.సి.కెనాల్ క్రింద ఆయకట్టు అభివృద్ధి

అయ్యా!

నవంబర్ 9వ తేదీన కడప జిల్లాలో భూమి తనఖా బ్యాంకు మూడవ భవన ప్రారంభోత్సవంలో హైదరాబాద్ కేంద్ర భూమితనఖా బ్యాంకు అధ్యక్షుడు మాట్లాడుతూ రైతులు తమ భూములను తరిగా సాగుకు లాయకగు నట్లు అభివృద్ధిపరచుకొనుటకు వీలుగా కేంద్రబ్యాంకు భూములను తనఖా పెట్టుకొని దీర్ఘకాలికరుణాలను జారు చేయుటకు తాను సహకరించెదనని వాగ్దానం చేసిరి. కాని ఇటీవల ఈ అభివృద్ధి పనులకు అప్పులు మంజూరు చేయడం లేదు. దానికి బదులు ఎలక్ట్రిక్ పంపులు కొనుటకు బావులు తవ్వుకొనుటకు ఆయిల్ ఇంజన్లు కొనుటకు మాత్రమే కడప జిల్లా భూమి తనఖా బ్యాంకువారు దీర్ఘకాలిక రుణాలు మంజూరుచేస్తున్నారు.

ఇంతవరకు కె.సి కెనాల్ ఆయకట్టు క్రింద తరిపాగుకు లాయకగు భూములలోకి లైజ్ కాలువలు దాదాపు 36వేల ఎకరాలు 47 గ్రామాలలో అభివృద్ధి కావలసి వుండినవి. ఇప్పటికి తరిపాగుకు లాయకగునటు పై అర్బుల మూలకంగా దాదాపు 28వేల ఎకరాల భూములు అభివృద్ధి కాబడినవి. ఇంకా 38 గ్రామాలలో 8వేల ఎకరాల భూములు కెనాల్ క్రింద తరిపాగుకు లాయకగునట్లు చదునుచేసి, కట్టలుకట్టి మళ్ళుగా తయారుచేసుకొని పాటిమన్ను మరోలుకొని పై భూములను అభివృద్ధి చేయుటకు వీలువుంది. అభివృద్ధి కాని నిలచిపోయినవి. పైగా ఈ రిపేరు ఎకరాల భూములు కె.సి. కెనాల్ క్రింద లోకి లైజ్ కాలువివున్నవి. కనీసం ఎకరాకు రు. 500/- అయినా లేనిదే ఈ భూములను అభివృద్ధి చేసుకొనుట సాధ్యముకాదు. కాని ఈ భూములను కూడ తరిపాగుకు లాయకగునట్లు అభివృద్ధి పరచుటకు కడపజిల్లా భూమి తనఖా బ్యాంకువారు దీర్ఘకాలిక రుణాలు మంజూరుచేయుటకు వీలుగా త్వరలోనే హైదరాబాదు కేంద్ర భూమి తనఖా బ్యాంకువారు డబ్బు మంజూరు చేయవలసినదిగా కోరుతున్నాను.

టి. బి. శ్రీనివాస్ రాఘవాచార్య

కడప

ఆర్. టి. సి రూట్‌పై ప్రైవేటు బస్సులు

అయ్యా!

కరీంనగర్ పట్టణంలో తాళాలము నుండి దాదాపు 15 మంది ప్రయివేట్ బస్సులు తమ కర్చులకు బస్సులను పర్మిట్లులేకుండా ప్రతిరోజు కరీంనగర్ నుండి నిరిల్లా, వేములవాడ సిద్దిపేట జగిత్యాల ధర్మపురి, మంథెన మొదలగు అన్ని రూట్లపై నడుపుతూ నడుపుతున్నారు. కరీంనగర్ ఆర్. టి సి బస్సుడిపోకు పక్కన ఉన్న విశాలమైన మైదానం నుండి ఈ బస్సులు బస్సులు బయలుదేరుతు ఉన్నవి డిపోలోవున్న ప్యాసింజర్లను ఈ బస్సులలో తీసుకొని పోతున్నారు.

ఆర్. టి. సి బస్సులు నిలాలలో ప్రయాణం చేయడంలేదు. కాబట్టి ప్రయాణీకులు ప్రైవేటు బస్సులో ప్రయాణం చేస్తున్నారు అయితే ఈ ప్ర

పార్లమెంటు సభ్యుల హక్కుల క్రోడీకరణ

సమస్యపై సమగ్రపరిశీలనకు రాజ్యసభలో మంత్రి రామ్‌సుభాగ్‌సింగ్ హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (యు.యన్.ఐ, పి.టి.ఐ)

పార్లమెంటు సభ్యుల హక్కులు, అధికారాలు, ప్రత్యేక సౌకర్యాల క్రోడీకరణకు సంబంధించిన అన్ని విషయాలపై లోక్‌సభ స్పీకరు, రాజ్యసభ చైర్మన్, పత్రికలవారు, రాజకీయ పార్టీల సాయంతులతో ప్రభుత్వం సంప్రదించగలదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ నేడు ప్రకటించారు.

రాజ్యసభలో, ప్రొఫెసర్ సత్యవ్రత సిద్ధాంతాలంకార్, మరి అనేకమంది సభ్యుల ప్రశ్నలకు మంత్రి ఇచ్చినసమాధానంలో, తుదినిర్ణయానికివచ్చేముందు పైనవేర్కొన్నవారి అభిప్రాయాలను తెలుసుకోవడం అవసరమని చెప్పారు.

పార్లమెంటు సభ్యుల హక్కులు, అధికారాలను క్రోడీకరించాలన్న ప్రతిపాదనలవారికోర్కెలు లాంటివి సహేతుకమైనదనిమంత్రిపుంగవులు తమ కోర్కెను ప్రభుత్వానికి విశదపరచారనికూడా చెప్పారు.

ఇటు, పార్లమెంటు సభ్యుల హక్కులు, అధికారాలు, ప్రత్యేక సౌకర్యాలకు, అటు పత్రికా స్వాతంత్ర్యానికి పూర్తిరక్షణ కల్పించడమే మన ఆశయమని డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ చెప్పారు.

ఈ విషయానికి సంబంధించి, అఖిల భారత పత్రికా సంపాదకుల మహాసభలో ఇటీవల ఆమోదించిన తీర్మానాన్ని ప్రభుత్వం గుర్తించినదనీ, క్రోడీకరణ జరగనంత మాత్రాన పత్రికలపై నిరోధకరీతిలో చర్యయేదీ గైకొనలేదని క్రోడీకరణ జరిగినా లేకున్నా పత్రికా స్వాతంత్ర్యానికి రక్షణ కల్పించడం ప్రభుత్వ అభిమతమని ఆయన వివరించారు.

రామ్‌కిషన్ పార్లమెంటు సభ్యత్వం రద్దు

అవినీతి చర్యకు పాల్పడినట్లు పంజాబ్ హైకోర్టు ధ్రువీకరణ

చండీగఢ్, డిసెంబర్ 4 (పిటిఐ)

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ పార్లమెంటు సభ్యత్వాన్ని రాష్ట్ర హైకోర్టు నేడు రద్దు చేసినది.

శ్రీ రామ్‌కిషన్ గత ఎన్నికలలో హోషియార్‌పూర్ నియోజకవర్గం నుండి పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైనారు.

శ్రీరామ్‌కిషన్ అవినీతి చర్యలకు పాల్పడ్డారన్న ఆరోపణలనుధృవపరుస్తూ హైకోర్టు ఆయన ఎన్నికను రద్దుచేసినది.

బయారంలో యునానీ ఆస్పత్రి ఏర్పాటు

ఖమ్మం, డిసెంబర్ 4 (ఎఎన్ఎస్)

దేశీయ వైద్యశాఖ ఎల్లెందుతాలూకాలోని బయారం గ్రామంలో ఒక యునానీ ఆస్పత్రిని ఏర్పాటుచేసింది. ఆస్పత్రి నిర్వాహణకు ఒక హకీంను కూడ నియమించింది.

కొంపల్లి గ్రామంలో పంచాయతీ భవన శంకుస్థాపన

ఖమ్మం, డిసెంబర్ 4 (ఎ ఎన్.ఎస్)

ఎల్లెందు పంచాయతి సమితిలోని కొంపల్లి గ్రామంలో ఆరువేల రూపాయల ఖర్చుతో నిర్మించ పంకల్పించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి శాసన సభ్యుడు శ్రీ జి. సత్యనారాయణ గత శుక్రవారంనాడు శంకుస్థాపనచేశారు.

హైదరాబాద్ రోటరీక్లబ్, బిల్లాపరిషత్తు సంయుక్తంగా నిర్మించిన పాఠశాలకు డిస్ట్రిక్ట్ రోటరీగవర్నర్ శ్రీ పద్‌కిల్వాకి శంకుస్థాపనం జరిపినప్పటి దృశ్యం. చిత్రంలో జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ భోజరెడ్డి, రోటరీ అధ్యక్షుడు ప్రేమ్‌జీ లాల్ జీ, సర్వోదయ నాయకుడు శ్రీ ప్రభాకర్ జీలను కూడా చూడవచ్చు.

రాష్ట్రంలో మొరార్జీ పర్యటన కార్యక్రమం

హైదరాబాద్ డిసెంబర్ 4

భారత ఉపప్రధాని శ్రీ మొరార్జీ రేపాయి శిఖరం రోజు 10వ తేదీ ఉదయం 9-30 గంటలకు ప్రత్యేక విమానంలో బొంబాయి నుంచి విశాఖపట్నానికి బయలుదేరివస్తారు. 11 గంటలకు విశాఖపట్నంలోని కోరమాండల్ ఎరువుల కర్మాగారానికి పారం భోత్సవంచేస్తారు. 12 గంటలకు హిందుస్తాన్ షిప్‌యార్డ్‌లో గ్రౌవింగ్ డాక్‌కు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 3-30 గంటలకు విజయవాడ చేరుకుంటారు. అక్కడ అటో నగరను, గాంధీకొండను సందర్శించి సాయంకాలం 5-30 గంటలకు బహిరంగసభలో ఉపన్యసిస్తారు. రాత్రి 8-30 గంటలకు హైదరాబాదుకు చేరుకుంటారు. 10-30 గంటలకు కాచిగూడ నుంచి రైలులో కర్నూలుకు బయలుదేరివెళ్తారు.

11వ తేదీ ఉదయం 9 గంటలకు ఎమ్మిగనూరులో వ్యవసాయ పరిశోధన పాడి క్షేత్రాన్ని, సహకార సంఘాలను సందర్శిస్తారు. మధ్యాహ్నం 3-30గంటలకు ఆదోనిలో ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కొత్త భవనాలకు ప్రారంభోత్సవం జరుపుతారు. మర్నాడు ఉదయం 4-42 గంటలకు హైదరాబాదుకు చేరుకుంటారు. అదేరోజు ఉదయం 7-30 గంటలకు విమానంలో ఢిల్లీకి తిరిగి బయలుదేరుతారు.

నొవాస్తివార్తా సంస్థతో పి. ఐ. బి. ఒప్పందంపై లోక్‌సభలో విమర్శ

రష్యన్ రేడియోలో భారత వ్యతిరేక ప్రచారంపట్ల సభ్యుల తీవ్రనిరసన

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (పిటిఐ)

భారత ప్రభుత్వ ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో సోవియట్ వార్తా సంస్థ "నొవాస్తి"తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని నేడు లోక్‌సభలో సమర్థించారు. ప్రసారశాఖ మంత్రి శ్రీ కె.కె. షా గట్టిగా సమర్థించారు.

ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ హేమ్‌బారువా ప్రవేశపెట్టిన శాంతి అసెన్షన్ తీర్మానంపై ఉత్పన్నమైన ప్రశ్నలపరం పరకు మంత్రి సమాధానమిస్తూ, ఇతర ప్రచార, శాఖలతో ఒప్పందాలు నోటిమాట రూపంలో కుదుర్చుకున్నారనీ నొవాస్తి వార్తా సంస్థతో లిఖితరూపంలో ఒప్పందం కుదుర్చుకోవడం మాత్రమే తేడాఅని చెప్పారు.

సోవియట్ ప్రచార పాహిత్యాన్ని, ఫొటోలను భారత దేశంలో పంచిపెట్టడానికి పి.ఐ.బి.కంట్రాక్టు యేదీ తీసుకోలేదని ఒక అవ్యవధి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

గత సెప్టెంబర్ 18వ తేదీ కుదుర్చుకున్న ఆ ఒప్పందం కింద, వ్యాసాలు పూర్వాపర వివరాలను తెలియజేసే వ్యాసాలు, ఫోటోలను సోవియట్ యూనియన్‌లో దిన, వారపత్రికలకు ఇతర మేగజైన్లకు పంపిణీ చేసే నిమిత్తంనొవాస్తి వార్తా సంస్థకు పి.ఐ.బి. అందచేస్తుందని శ్రీ షా చెప్పారు.

భారత వ్యతిరేక ప్రచారంపట్ల సభ్యుల తీవ్ర ఆక్షేపణ

శ్రీ హేమ్ బారువా (శ్రీ ఎం.ఎల్. సౌంధి, శ్రీ సమరేంద్ర కుండు (శ్రీడి.ఎన్.పటోడియాలతోసహా అనేకమంది సభ్యులు "శాంతి-అభ్యుదయం" పేరుతో సోవియట్ యూనియన్ నుండి చేసే రేడియో ప్రసారాలలో భారత వ్యతిరేక ప్రచారాన్ని పేర్కొంటూ, ఆ ఒప్పందాన్ని నిరసిస్తూ ప్రశ్నలవర్షం కురిపిస్తుండగా, శ్రీ షా రాజీనామా చేయాలని కొందరు జనసంఘ సభ్యులు కోరారు.

ఒప్పందం కుదుర్చుకోవడమన్నది మంత్రివర్గ సమష్టి నిర్ణయమా లేక సమాచారశాఖ మంత్రి గైకొన్న నిర్ణయమా లేక పి. ఐ. బి. స్వయంగా గైకొన్న నిర్ణయమా అని శ్రీ పటోడియా తదితరులు పదేపదే ప్రశ్నించారు. పి.ఐ.బి. కిచెందిన ప్రిన్సిపల్ ఇన్‌ఫర్మేషన్ ఆఫీసర్ మాస్కో వెళ్ళినపుడు ఒప్పందానికి తుదిరూపం ఇచ్చారని మంత్రి జవాబు చెప్పినపుడు సభలో గలభా ఏర్పడింది. సోవియట్ ప్రచార సాహిత్యాన్ని పీఐబి ద్వారా పంచిపెట్టాలన్న సోవియట్ యూనియన్ వారతను నిరాకరించి, అందుకు ఎదటిపక్షంవారు ఒప్పుకున్న తర్వాతనే ఆ ఆఫీసరు ఒప్పందంపై సంతకం చేసారని శ్రీ షా చెప్పారు.

"శాంతి-అభ్యుదయం" రేడియో ప్రసారాలలో భారత వ్యతిరేక ప్రచారాన్ని నిరసిస్తూ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో మంత్రి ఏకీభవించారు. ఐతే నొవాస్తి వార్తా సంస్థ, శాంతి-అభ్యుదయ రేడియో రెండు వేర్వేరు సంస్థలనీ, అయినప్పటికీ ఇది సోవియట్ ప్రభుత్వ దృష్టికి కొనిపోదగి విషయమని శ్రీ షా అన్నారు.

ఏ దేశంలోనైనా సరే ఈ విధమైన ఒప్పందం కుదుర్చుకోవడానికి తాను సిద్ధమేనని శ్రీ సౌంధి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

నొవాస్తి వార్తాసంస్థ, అమెరికా గూఢచారి సంస్థ (సి. ఐ. ఎ) వంటిదే నని శ్రీ బారువా అభివర్ణించారు. "వాయిస్ ఆఫ్ అమెరికా" (అమెరికా రేడియో)లో ఒప్పందం కుదుర్చుకునే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నపుడు భారత-అమెరికా విద్యాసంస్థ స్థాపన ప్రతిపాదన వచ్చినపుడు ఇక్కడ హాకీగోల చేసారనీ, శాంతి అభ్యుదయా రేడియో పెకింగ్‌ను తలదన్ని భారత దేశంపైన, భారత వాయుపలపైన విషప్రచారం సాగిస్తుంటే, నొవాస్తి వార్తా సంస్థతో ఎందుకు ఒప్పందం కుదుర్చుకున్నారని అయన ప్రశ్నించారు. పరాయి దేశానికి ప్రచారం చేసిపెట్టడానికి అంగీకరించే దేశం ప్రపంచంలో మరొకటి ఉండదని శ్రీ బారువా అన్నారు.

భారత వాయుకులపై నిందాపూర్వకమైన దూషణలతోకూడిన శాంతి-అభ్యుదయం రేడియో ప్రసారాలను శ్రీ పటోడియా పేర్కొని, అట్టి సాహిత్యాన్ని పంచిపెట్టడానికి పి. ఐ. బి. ఎందుకు ఒప్పుకొన్నదని ప్రశ్నించారు.

మనదేశంలో కొన్ని ప్రముఖ పత్రికలలో వెలువడిన విమర్శనదృష్ట్యా, నొవాస్తి - పి. ఐ. బి. ఒప్పందంపై ప్రభుత్వం పునః పరిశీలన చేస్తుందాఅని ప్రశ్నించగా, ఒప్పందాన్ని అన్ని పత్రికలు విమర్శించాయనడం సరికాదని మంత్రి జవాబు చెప్పారు.

ఒప్పందంకుదిరిన విషయాన్ని సభ్యులు పత్రికల్వారా తెలుసుకోవడానికి ముందుగా సభలో ప్రభుత్వం తెలియచేయనందుకు శ్రీ ఎ. బి. వాజపేయి అభ్యంతరం చెప్పారు.

వస్త్రపరిశ్రమ ప్రజోపయోగ సర్వీసుగా ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 4

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వస్త్ర పరిశ్రమను పారిశ్రామిక వివాదాల చట్టం నిమిత్తమై రాష్ట్ర ప్రభుత్వం 1967 డిసెంబరు 16వ తేదీమంచి మరో ఆరునెలలపాటు ప్రజోపయోగ సర్వీసుగా ప్రకటించినది.

కర్నూలులో రెండు వర్గాల కొట్లాట: 9 మందికి గాయాలు

కర్నూలు డిసెంబర్ 4 పిటిఐ

నిన్న ఇక్కడచౌక్ మసీదువద్ద రెండు వర్గాలవారి మధ్య జరిగిన కొట్లాటలో తొమ్మిదిమంది గాయపడినారు.

ఒక మునిసిపల్ కౌన్సిలర్ తోసహా మొత్తం ఐదుగురిని పోలీసులు అరెస్టు చేసి వారిపై కేసుపెట్టారు. అరెస్టయిన వారిని అతరువాత జామీనుపై విడుదల చేసారు.

గురూజీగోల్వాల్కర్ ఇక్కడికివచ్చిన సందర్భంలో మూడునుదల సందిజర్, యస్.యస్. పబ్లిక్ సర్వెంట్లు సిటీలో పిఢుల కుండా ఊరేగింపు జరుపడాన్ని పురస్కరించుకొని ఈ సంఘటన జరిగినది.

ఈ ఊరేగింపు పోలీసుస్టేషనను సమీపించగానే తొలుత కొంత గందరగోళం జరిగినది అయితే కొందరుప్రముఖులు జోక్యం చేసుకొని సర్దుబాటు చేసారు. ఊరేగింపు తిరిగి ముందుకు సాగినది అయితే చౌక మసీదును సమీపించిన తరువాత తమపై ఎవరో రాళ్లు విసరినట్లు వలంటీరు చెప్పారు. దీనిపై కొట్లాటలు ప్రారంభమైనది.

పరిస్థితి చెయిదాటిపోకుండా అదుపులో పెట్టేడంలోపోలీసులుకృతజ్ఞతాత్మకులైనారు. అయితేకర్రలు లేకుండానే వలంటీర్లు ఊరేగింపు జరపాలని పోలీసులు కోరారు. అదవిధంగా ఊరేగింపు జరిగినది.

శ్రీ గోల్వాల్కర్ ప్రసంగించిన సభ ప్రదేశంలో పోలీసులు కాస్తలా పెట్టి శాంతిభద్రతల రక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసారు.

పట్టణంలో శాంతి భద్రతల రక్షణకు ఏర్పాట్లు చేయాలనికోరుతూ పట్టణ ప్రముఖులు కొందరు నిన్న జిల్లా కలెక్టరుకు, జిల్లాపోలీసు సూపరింటెండెంటుకు మెమోరాండం సమర్పించారు.

పెండ్లికన్న ముందు



పెండ్లి తరువాత నైనా మీకెట్టి కారణముల వల్ల నైనా స్త్రీపురుషసంబంధములైన గుప్తరోగములు వచ్చినయెడల 45 సంవత్సరముల అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ కౌవాన్ (GOVT. REGD.) గారిని సంప్రదించిన కొత్త యౌవనమును పుష్టిని పొందగలరు. మీకెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతోపాటు విద్యుత్ యంత్రములతోగూడా చికిత్స జరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9.

కుల్దీప్ మెడికల్ హాల్

మొఘలాంజాహి రోడ్, మోజంజాహి మార్కెట్ వద్ద, హైదరాబాద్ ఫోన్: 52237

బాధకరమైన పైల్సును కృశింపజేసి, సమం చేస్తుంది

వ్రణచికిత్స లేకుండా, క్రొత్త విధంగా దురదను పోగొట్టి, నొప్పిని నివారిస్తుంది

న్యూఢిల్లీ—మొట్టమొదటిసారిగా, వైద్య శాస్త్రజ్ఞులు ప్రస్తుతపరచే అద్భుతవిద్యామొలకల కన్నకోపాలకు అబ్బు దిక్షణలో ఉంచేటి తప్ప, వ్రణచికిత్సలేకుండ పైల్సును కృశింపజేసి, దురదను ఆపి నొప్పిని నివారించే అద్భుత శక్తి ఈ పద్ధతిలో ఉంది.

వైద్యుల పరిశీలన ప్రకారం జరగిన పరిశోధనలు ఈ పద్ధతిని నిరూపించినవి. నొప్పి, వాపు అగిపోయినవి. ఆరు నుండి నెమ్మదిగా ఉపశమనం కలుగజేస్తూ, ఈ పద్ధతిని పైల్సును కృశింప జేసి, సమం చేసింది.

అత్యద్భుత విషయమేమంటే, 10 నుండి 20 యేళ్లకుమారులవాడికో అనుభవిస్తే వారికో కూడా ఈ గుణం కనిపించింది. ఇందులో రహస్యమేమంటే, బయోడైనోం అనే వస్తువు పైల్ పద్ధతులు ప్రవేశపెట్టగానే ఒక పరిశోధనాంశము వాడ కనుగొన్నారు. ఈ పద్ధతిని ఉపయోగించి ఎవరికి పైల్సుతో బాధపడుతుంటే వారికి ఉపశమనం కలుగజేస్తున్నారు.

పైల్సును కృశింప జేయడాన్ను కాకుండా, ప్రకృతిసహజమైన పద్ధతిలో పైల్సు పరిమాణాన్ని తగ్గించి, ఇబ్బందులు వ్యాధులు తగ్గించి, దురదను ఆపుతుంది. ప్రయోగించండి అప్రశేదురో సిలో. 30 గ్రాములు, 60 గ్రాములు ఉన్నాయి. అన్ని మందుల దుకాణాలలోను దొరుకుతుంది

మూలవ్యాధిని గురించి వివరాలు తెలిపే పుస్తకం కూడా తపరంగా దొరుకుతుంది. దీనిలోని ఈ రోగ గ్రాహకుల అభిప్రాయం: రిపార్టుమెంట్ 74, కెర్రి హౌస్ అండ్ కంపెనీ లిమిటెడ్, పోస్టు బాక్సు 10133, బొంబాయి-1. ఇండియా.

CHOM-21 PM TEL

• ఇంక్ పార్కర్

వాటర్‌బరీస్ కాంపౌండ్

ఎల్జి లేబిలు

ఉపశమనముతో సహా రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది!

దగ్గు, జలుబులతో నీర్సముగా ఉండి రోగనిరోధక శక్తిని కోల్పోతారు. అటువంటప్పుడు మీకు యితర వ్యాధులు సోకే అవకాశముంది.

వాటర్‌బరీస్ కాంపౌండులో గల ఓషధులు ఆకలిని వృద్ధి చేస్తాయి, కోల్పోయిన శక్తిని తిరిగి చేకూరుస్తాయి, ఇతర వ్యాధులు కలగకుండా రోగనిరోధక శక్తిని యిస్తాయి. దీనిలో చేర్చబడిన 'క్రియొసోట్' మరియు 'గయొకోల్' దగ్గు, జలుబుల నుండి ఉపశమనమును కలిగిస్తాయి.

బలము మరియు ఆరోగ్యమునకు వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి!

వార్నర్-హిందూస్తాన్ లిమిటెడ్

ఉచితము

స్టెయిన్‌లెస్ స్టీల్ చెంచా

ప్రతి పెద్ద డెట్ ప్యాకెట్టుతో లభించును



తెల్లటి డెట్

శుభ్రముగా వుతుకుచూ తెల్లగా చేయును

త్వర పడండి—(చెంచాలు) సరకు ఉన్నంత వరకు మాత్రమే లభిస్తాయి!

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి

జీడికల్లు దేవాలయం అభివృద్ధికి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, డిసెంబర్ 4

రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు మరియు వర్క్సు శాఖ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు గత శుక్రవారం సాయంత్రం జీడికల్లు రామాలయాన్ని సందర్శించారు. ఆలయంవద్ద వారికిస్వాగతం ఇచ్చిన ప్రముఖులలో వరంగల్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వి. ధర్మారావు, గ్రామ సమితి అధ్యక్షుడు శ్రీ యస్. యతిరాజబాబు, వరంగల్ జిల్లా పరిషత్తు కార్యదర్శి, జిల్లా జనసంబంధశాఖ సహాయాధికారి, తహసీల్దార్ బి. డి. కొ. తదితర ప్రముఖులుకలరు.

జీడికల్లు దేవాలయానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును నియమించాలనీ, ఈ దేవాలయం తరపునున పుతం నిర్మించడానికి జీడికల్లునుండి వరంగల్ హైదరాబాదు రోడ్డువరకు ఉన్న అప్రోచ్ రోడ్డుకు మరమ్మతులు జరపడానికివలసిన ద్రవ్యాన్ని తిరుపతిదేవస్థానం పెట్టుబడిపెట్టేటట్టు చూడవలసిందని స్థానిక ప్రముఖులు రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు ఆర్. రామలింగరాజు, కె. వి. నరసింగరావులకు విజ్ఞప్తిచేశారు.

జీడికల్ లోని శ్రీ రామాలయం పునరుద్ధరణ కమిటీని ఏర్పాటు చేయడానికి కమిటీసభ్యుల పేర్ల జాబితాను పంపవలసిందని దేవాదాయ ధర్మాదాయశాఖమంత్రి తరవమకలనుకొన్న ప్రముఖులను కోరారు.

ఆర్మూర్ యువజన సంఘ ఎన్నికలు

ఆర్మూర్, డిసెంబర్ 4

స్థానిక ప్రభాత్ యువజన సంఘ కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు. అధ్యక్షులు శ్రీయుతులు కె. గోపాలాచారి బి. ఆనందరావు. కార్యదర్శి శ్రీ యస్. నరసింహాచారి, సహాయకార్యదర్శి శ్రీ మధాకరరావు, కోశాధికారి శ్రీ బి. కిషన్‌లావు, గార్డినర్ శ్రీ ఉదయకుమార్, సలహాదారు శ్రీ కె. లక్ష్మీకాంత్.

"విశ్వతీర్థ" నౌక జల ప్రవేశం

కలకత్తా డిసెంబర్ 4 (పి.టి.ఐ)

విశాఖపట్టణం హిందూస్థాన్ నౌకానిర్మాణకేంద్రంలో నిర్మించిన "విశ్వతీర్థ" నౌకను నిన్న షిప్పింగ్ కార్పొరేషన్‌కు అందజేశారు.

హిందూస్థాన్ నిర్మించిన ఆధునిక నౌకలలో ఇది ఒకటి. ఈ రకానౌక గంటకు 16 వేగంగా పయనించగలదు.

నౌకలో శీతల గిడ్డంగి సౌకర్యాలు కూడా ఉన్నాయి.

నౌకా నిర్మాణ కేంద్రం కమాండర్ శ్రీ మినన్, షిప్పింగ్ కార్పొరేషన్‌కు యీ నౌకను బహూకరించారు.

జాన్సన్‌కు వ్యతిరేకంగా మెకార్తికి డెమోక్రాటిక్ పార్టీ తిరుగుబాటువర్గం మద్దతు

షికాగో, డిసెంబర్ 4 (రాయిటర్)

వచ్చేసంవత్సరం అమెరికా అధ్యక్ష ఎన్నికలలో పార్టీ అభ్యర్థిత్వానికై ప్రస్తుతపు అధ్యక్షుడు జాన్సన్‌తో పోటీలో సెనేటర్ యూజీన్ మెకార్తిని బలపరచాలని 40 రాష్ట్రాలకు చెందిన డెమోక్రాటిక్ పార్టీ తిరుగుబాటువర్గ ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమై నిశ్చయించారు.

జాన్సన్ వియత్నాం యుద్ధవిధానాలకు వ్యతిరేకిస్తున్న 60 మంది డెమోక్రాటిక్ పార్టీ ప్రతినిధులు రెండు రోజులుగా ఇక్కడ సమావేశమై, వచ్చే ఎన్నికల్లో జాన్సన్‌తిరిగి పార్టీ అభ్యర్థి కావడాన్ని నిరోధించాలని నిర్ణయించి అందుకుతగిన ఎత్తుగడలను రూపొందించుకొన్నారు.

అధ్యక్ష ఎన్నికలలో అభ్యర్థి నిర్ణయానికై డెమోక్రాటిక్ పార్టీ మహాసభ వచ్చే ఆగస్టులో జరుగుంది.

"డెమోక్రాటిక్ పార్టీ తిరుగుబాటు వర్గం" అనే మరొబృందంకూడా మెకార్తిని బలపరుస్తున్నట్టుగా ప్రకటించింది.

ఈ బృందంలో నటీనటులు, కళాకారులు రచయితలు ప్రముఖపాత్ర వహిస్తున్నారు.

శాంతికై కృషిచేసే అభ్యర్థులను బలపరచడానికై రాష్ట్రాలలోని అన్ని స్థాయిలలో కృషిచేయవలసిందిగా మిచిగన్ రాష్ట్రడెమోక్రాటిక్ పార్టీ అధ్యక్షుడు జోల్టన్ ఫెడెన్సీ విజ్ఞప్తిచేశారు.

జాన్సన్ ప్రభుత్వ విదేశాంగ విధానాలేశాక దేశీయాంగ విధానాలకు సైతం వ్యతిరేక ప్రచారం సాగించాలని ఈ సమావేశం నిర్ణయించింది.

ఖమ్మం సమితి గ్రామంలో అగ్ని ప్రమాదం

ఖమ్మం, డిసెంబరు 4 (పి ఎన్ ఎస్)

ఖమ్మం పంచాయతి సమితిలోని కొండ వనమల గ్రామంలో గత సోమవారం నాడు సంభవించిన అగ్నిప్రమాదంలో 7 ఇళ్లు దగ్ధమైనవి 25 వేల రూపాయల ఆస్తి నష్టమైనదని అంచనా వేసారు.

ఖమ్మంలోని అగ్నిసూపక దళాలు కొండ వనమల గ్రామానికి వెళ్లి మంటలను ఆర్పి పరిస్థితి అదుపులోకి తెచ్చాయి గ్రామ సర్పంచ్ శ్రీ బండిబారాయణ అగ్ని ప్రమాద బాధితులకు వలసిన సహాయాన్ని అంద చేసారు.

కొరత ప్రాంతాల చెరువులకు నాగార్జున సాగర్ కాలువల నీరు

హైదరాబాద్, డిసెంబర్ 4

ఈ సంవత్సరం వర్షాలు పడకపోవడం వల్ల నీటి సరఫరాలో బాగా కొరత పరిస్థితులు ఏర్పడిన దృష్ట్యా వైర్లు ఎండిపోకుండా కాపాడేని మిత్తం ప్రస్తుత నాగార్జున సాగర్ ప్రాజెక్టు అయకట్టు నీటి పారుదల శక్తి మండలానికి చెలువల వున్న చెరువులకు కూడా నాగార్జున సాగర్ కాలువల నీరును లభింపజేయాలనీ, సాధ్యమైన చోటలో కాలువళాళలు, పంపిణీకాలువలకు అనువైన ప్రత్యేక శాశ్వాలిక గొట్టాలను అమర్చడం ద్వారా యీ విధంగా నీరు ఇవ్వాలనీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పల్నాడు ప్రాంతపు పల్లి, నర్సారావుపేట, వినుకొండ, గుంటూరు, మర్యాలగూడెం కాలువాళాల గ్రామస్థులు నాగార్జునసాగర్ కాలువ నీటిని తమ ప్రాంతాలకు సరఫరా చేసే నిమిత్తం ఆయా ప్రాంతాలలోని నాగార్జున సాగర్ కాలువల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లమ కలుసుకోవచ్చు.

సమ్మె సాగించాలని మహబూబ్‌నగర్ జిల్లా వతన్‌దార్ల నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 4 (పి. టి. ఐ)

తెలంగాణ వతన్‌దార్ల సంఘ కేంద్ర కార్యాచరణ సమితి ఏర్పాటు చేసిన సంఘ సర్వసభ్య సమావేశం నవంబరు 21 న గైకొన్న నిర్ణయానుసారం స్కేలు హెచ్చించే వరకు ప్రభుత్వ పని అంతా నిలిపి వేయాలని మహబూబ్‌నగర్ జిల్లా కార్యాచరణ సమితి డిసెంబరు 18నాటి అత్యవసర సమావేశంలో తీర్మానించింది. శ్రీ బి. రాఘవేందర్ రావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

వతన్‌దార్ల ప్రాథమికావసరాలకు పరిహారమే మేరకు స్కేలు హెచ్చించే వరకు పని మానివేయాలని జిల్లా వతన్‌దార్లకు తీర్మానం కోరింది. కార్యదర్శి శ్రీ డి. రాజేశ్వరరావు వందన సమర్పణ చేసారు.

"జవుళి పరిశ్రమను ప్రభుత్వపరం చేయడం అవసరం

సంపూర్ణ మహారాష్ట్ర సమితి విజ్ఞప్తి

కొల్హాపూర్, డిసెంబర్ 4 (పిటిఐ)

మహారాష్ట్రలోని జవుళి పరిశ్రమను పూర్తిగా ప్రభుత్వం స్వీకరించాలని సంపూర్ణ మహారాష్ట్ర సమితి విజ్ఞప్తి చేసింది.

మైసూర్-మహారాష్ట్ర సరిహద్దు వివాదం గురించి చర్చించే నిమిత్తం ఇక్కడ సమావేశమైన సందర్భంలో ఆ సమితి నిన్న పై విధంగా విజ్ఞప్తిచేస్తూ ఒక తీర్మానం ఆమోదించింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యజమానులకు అనుకూలమైన విధానాలను అనుసరించడంవల్ల తీవ్రమైన సంక్షోభం నెలకొన్నదని ఆ తీర్మానంలో విమర్శించారు.

కొన్ని మిల్లులను ఇప్పటికే మూసివేశారు మరికొన్నిటిని మూసివేస్తున్నారు దానివల్ల మొత్తం 85 వేలమంది కార్మికులు విరుద్యోగులవుతారని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రభుత్వం వస్త్రపరిశ్రమను ప్రజావ్యతిరేక విధానాలవల్ల నిరవధికంగా మూసివేసి

18వ తేదీన జరిగే పార్లమెంటు సమావేశాలలో కార్మిక సమస్యలను లేవనెత్తాలని ఆ సమితి తీర్మానించింది.

మంత్రుల పర్యటనలు

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి డిసెంబరు 8వ తేదీన చిత్తూరు జిల్లా పర్యటనం చేస్తారు. తరువాత తిరుమలై వెళ్తారు. మర్నాడు చిత్తూరులో శ్రీనివాస్ డిగ్రీ కళాశాల భవనం ప్రారంభోత్సవం చేస్తారు. 7వ తేదీన కావలి వెళ్ళి అతివృష్టి పరిస్థితులకు సంబంధించి విజ్ఞాపనలు స్వీకరిస్తారు తరువాత, కందుకూరులో అతివృష్టి పరిస్థితులను గురించి పంచాయతీ సమితి సభ్యులు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, శాసనసభ్యులు కలెక్టరు, అధికారులు, ఇతర ప్రముఖులతో చర్చలు జరుపుతారు. మర్నాడు ఒంగోలు, నరసరావుపేటలలో అతివృష్టి పరిస్థితులకు సంబంధించి విజ్ఞాపనలు స్వీకరిస్తారు. తరువాత గుంటూరులో ఈ పరిస్థితులను గురించి పంచాయతీ సమితి సభ్యులు, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, శాసనసభ్యులు కలెక్టరు అధికారులు, ఇతర ప్రముఖులతో చర్చలు జరుపుతారు. డిసెంబరు 10 11వ తేదీలలో భారత ప్రధానితో కలిసి విశాఖపట్నం కృష్ణా, కర్నూలు జిల్లాలలో పర్యటిస్తారు

* * *

రెవెన్యూ హోం సహాయమంత్రి శ్రీ వి.వి. రాజు డిసెంబరు 8వ తేదీన తిరుపతి చేరుకుని అచ్చట అడ్మినిస్ట్రేటివ్ కమిటీ సమావేశానికి హాజరవుతారు. 7వ తేదీన విమానంలో మద్రాసునుంచి హైదరాబాదుకు తిరిగి వస్తారు

* * *

పారిశ్రామిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ అరిగె రామస్వామి డిసెంబరు 8వ తేదీన విమానంలో హైదరాబాద్‌నుంచి మదరాసు వెళ్తారు మర్నాడు తిరుపతి వెళ్లి హరిజన హాస్టలుకు శంకుస్థాపన చేస్తారు 7వ తేదీన మద్రాసు వెళ్తారు ఆర్టిటి మద్రాసు ప్రభుత్వపు పారిశ్రామిక సంక్షేమ మహిళా సంక్షేమశాఖల నిర్వహణను పరిశీలిస్తారు 10వ తేదీన రాజధానికి తిరుగుముఖంటారు

* * *

కమ్యూనికేషన్లు శాఖామంత్రి శ్రీ కె. వి. నరసింగరావు డిసెంబరు 8వ తేదీన విమానంలో హైదరాబాద్‌నుంచి మదరాసు వెళ్తారు. మర్నాడు తిరుపతి వెళ్తారు. 7వ తేదీన చిత్తూరులో ఆర్టిఎండి సైన్స్ కాలేజి ఎన్.సి.సి. భవనాలను తనిఖీచేస్తారు. మర్నాడు తిరుపతిలోని భవనాలను తనిఖీ చేస్తారు. 9వ తేదీ ఉదయం రాజధానికి తిరిగి వస్తారు.

ఆకాశవాణిలో వాణిజ్య ప్రకటనల ప్రగతి పట్టు

మంత్రి సంతృప్తి

న్యూఢిల్లీ డిసెంబర్ 4 (పిటిఐ)

ఆకాశవాణి ఇటీవలే ప్రారంభించిన వాణిజ్య ప్రకటనల కార్యక్రమం పెరుగుతున్నాయని సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ కె. కె. షా నేడు లోక్ సభలో చెప్పారు.

శ్రీ ఈశ్వర రెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ పథకాన్ని ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించే యోచన ఏమీ లేదని శ్రీ షా చెప్పారు.

రష్యా వార్తాసంస్థతో ఒప్పందంపై విమర్శ నిరాధారం

పార్లమెంటు ఉభయసభలలో మంత్రుల వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 4

సోవియట్ వార్తా సంస్థ నోవా స్తితో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ కె. కె. షా నేడు లోక్‌సభలో గట్టిగా సమర్థించారు. అమెరికా సమాచార సర్వీస్ (యిటిఎస్) సమాచార సరఫరా కోసం ఒప్పందాలకు ఇది పరిధిలోనూ భిన్నమైనది కాదని ఆయన చెప్పారు.

పి.యస్.పి. సభ్యుడు శ్రీ హేమ్ బారువా ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానంపై చర్చలకు సోషలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ: ఇతర వార్తా సంస్థలతో ఒప్పందాలు మాదిరిలో జరిగాయని నోవాస్తి వార్తా సంస్థతో ఒప్పందం మాత్రం పూర్తిగా జరగలేదని ఇతర ఒప్పందాలకు దీనికి పోలిక లేదా అని శ్రీ షా చెప్పారు.

ఈ ఒప్పందం సెప్టెంబర్ 16న తేదీన కుదిరింది. దీనికి సంబంధించిన వార్తా పత్రికలు ఇతర పత్రికలు ఉపయోగించుకొంటున్నాయి. తరతరాలుగా ఆలోచించి ఒప్పందానికి వ్యాపారులు, పరిస్థితుల పూర్వాపరాలను వివరించే సమాచారం. ఫోటోలు నోవాస్తి వార్తా సంస్థకు పిటిఐ అందజేయుచుందని ఆయన చెప్పారు.

రష్యా ప్రచార సాహిత్యాన్ని, ఫోటోలను పి. ఐ. బి ద్వారా సంపిణీ చేయడం అనే మాట ఈ ఒప్పందంలో ఉన్నదనడం పొరపాటని ఆయన ఖండించారు.

రాజ్యసభలో కూడా ఈ ఒప్పందం పలువురు సభ్యుల విమర్శలకు గురి అయింది.

సమాచారశాఖ ఉపమంత్రి శ్రీమతి నందిని సత్పతి ఈ విమర్శలకు సమాధానం చెబుతూ పి ఐ బి. అడగకనే సమాచారం. ఫోటోలు సోవియెట్ యూనియన్‌లోని ఐదువందల వార్తా పత్రికలకు అందజేస్తారని చెప్పారు.

ఒప్పందం సమగ్రతకు భంగం లేకుండానే అస్సాం సమస్య పరిష్కారం

కేంద్రమంత్రి ఫక్రుద్దీన్ అలీ అహమద్ ప్రకటన

గౌహతి డిసెంబర్ 4 (యుఎన్ఐ)

అస్సాం రాష్ట్ర పునర్నిర్మాణ ఎలా జరిగినప్పటికీ ఆ రాష్ట్ర సమగ్రతకు భంగం రాకుండా చూడాలన్న ముఖ్యతనికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ కట్టుబడి ఉన్నదని పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ నిన్న చెప్పారు.

స్వర్గీయ శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ఈ సందర్భంలో విధి చూపిన్న ప్రభుత్వం ఈ నిర్ణయం చేయడానికి వెనుకాడలేదని ఆయన అన్నారు.

సామరస్యం పెంపొందేవిధంగా ఏర్పాటు ప్రతిపాదనను కూడా పరిశీలిస్తామన్నారు. ప్రశ్నకు సమాధానం చెబుతూ పెండింగ్ సమస్యలు పరిష్కారం అయి రాష్ట్రం ప్రజలు తిరగబడ్డారు. గమనిక ఇలా ఆ ప్రసక్తి లేదని శ్రీ ఫక్రుద్దీన్ చెప్పారు.

శ్రీ అహమద్ ప్రతిభా విశేషాలతో మాట్లాడుతూ పునర్నిర్మాణం ఎలా జరిగినా రెండు పరిణామాలు విధిగా పాటించవలసి ఉంటుంది. అవి రాష్ట్ర పరిధిలో సమగ్రత కొండ ప్రాంతాల ప్రజలు పాలనాపరంగా అర్థికంగా అభివృద్ధి పొందడానికి బయటివారు ఏ విధమైన అడ్డంకులు కల్పించడానికి వీలులేకుండా సాధ్యమైనంత ఎక్కువ స్వాతంత్ర్యం వారికివ్వడం అని ఆయన వివరించారు.

ఈ విషయంపై ప్రభుత్వం ఇంతవట్టి నిర్ణయము గైకొనలేదని ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో అస్సాం పునర్నిర్మాణం బిల్లు ప్రవేశపెట్టడం సాధ్యమగునని తాను నమ్మడం లేదని ఆయన చెప్పారు.

రాష్ట్ర సమగ్రతను పరిరక్షించడానికి వీలైన ఒక పరిష్కార మార్గానికి అన్ని పక్షాల వారిని అంగీకరింపజేయడానికై ఇప్పుడు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అక్కడ పార్టీల కొండ జాతీయుల మహాసభ జాతీయులతో దేశీయులు గిరిజన మంత్రి మరొకసారి చర్చలు జరపనున్నదని ఆయన చెప్పారు.

మహబూబ్ నగర్‌లో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు

మహబూబ్‌నగర్ డిసెంబర్ 4

మహబూబ్‌నగర్ మున్సిపల్ కౌన్సిల్‌లోని కౌన్సిలర్లు ఎల్లారి మన్ గత నెల 30న ఇక్కడ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో సమావేశమై 15 మంది ఎక్కువతో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంలో వారు కాంగ్రెస్ ప్రజాస్వామ్య సంతకాలు చేసారు. మున్సిపల్ కౌన్సిలర్ల సమావేశానికి మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ బి. రామచంద్రరావు అధ్యక్షత వహించారు.

మహబూబ్‌నగర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల పేరు శ్రీయుతులు ఎల్లారి శ్రీనివాసరావు ఎల్లారి మన్, తూరు రంగయ్య, అబ్దుల్ రహమాన్, మహబూబ్ అలీ ఫరూకీ, అబూ బేకర్, మహ్మద్ జహంగీర్, తిమ్మారు శ్రీకిరయ్య ఎస్. నరసింహులు, అబ్దుల్ మనీ, మహ్మద్ అలీ ఫరూకీ, మహ్మద్ అబ్దుల్ రజాక్ బి. మాదన్న జి. సదాశివ్, రామన్, బి. సత్యనారాయణ.

ఢిల్లీలో ఐదుగురు హిందూ మహాసభ కార్యకర్తల అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (యు.ఎన్.ఐ)

అల్పసంఖ్యాకవర్గ ప్రజల రక్షణకై కాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని నినాదాలుచేస్తూ ప్రదర్శన జరిపిన హిందూ మహాసభ కార్యకర్తలను ఐదుగురిని నేడు ఇక్కడ అరెస్టు చేసారు.

[illegible] ఐదుగురుచొప్పున కార్యకర్తలు [illegible] ఉద్యమంతో బయటపట్టుగా పాల్గొనాలని మహాసభ ఢిల్లీ శాఖ నిర్ణయించింది.

రాష్ట్రపతిని అభిశంసించడం తీవ్ర విషయం

[illegible] వివరణ

న్యూఢిల్లీ డిసెంబర్ 4 (పిటిఐ)

రాష్ట్రపతిని అభిశంసించాలంటూ పార్లమెంటులోని కొన్ని ప్రతిపక్షాలు చేసిన ప్రతిపాదనలపై జనసంఘ్‌లో అభిప్రాయభేదాలేవీ లేవని జనసంఘ్ నాయకులు శ్రీ ఎ. బి. వాజ్‌పేయీ అన్నారు.

ఈ అంశాన్ని పార్టీ పరిశీలించవలసి ఉన్నప్పటికీ రాష్ట్రపతిని అభిశంసించడమనేది తీవ్ర విషయం అనే భావాన్ని పార్టీలో స్థూలంగా అంగీకారం కుదిరిన దని ఆయన అన్నారు.

రాష్ట్రపతి చర్యవల్ల ఈ తీయ ప్రయోజనాలకు తీవ్రంగా భంగకరం కలిగినప్పుడు మాత్రమే రాజ్యాంగంలో ఇందుకు సంబంధించిన అంశాలను అమలులోకి తీసుకురావాలనే విషయంపై కూడా పార్టీలో అభిప్రాయ భేదాలు లేవని శ్రీ వాజ్‌పేయీ అన్నారు. గవర్నర్లను అభిశంసించడానికి కూడా రాజ్యాంగంలో అవకాశం కల్పించి ఉండాల్సినదని కూడా ఆయన అన్నారు.

పరగణాల లీసీకరణపై పాక్ వైఖరి

లోక్‌సభలో భగత్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (యు.ఎన్.ఐ)

తెరుపారిదండి సమస్య పరిష్కార మయ్యేవరకు పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్న పరగణాల లీసీకరణ సమస్యపై తదుపరిచర్యలు గైకొనబోమని పాకిస్తాన్ అంటున్నదని విదేశీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు

మనూరు 29చదరపు మైళ్ళ ప్రాంతం 11 వేల జనాభా గల 123 భారత పరగణాల చుట్టూ పాకిస్తాన్ భూభాగం ఉన్నదని శ్రీ సమర్ గుహా ప్రశ్నకు ఆయన సమాధానం చెబ్తూ

భారతీయ అధికారులను యీ పరగణాలకు వెళ్ళ నివ్వకుండా పాకిస్తాన్ అభ్యంతరాలు కల్పిస్తున్నదని. అందువల్ల 1961 లో యీ ప్రాంతాలలో జనాభా లెక్కల సేకరణ సాధ్యం కాలేదని శ్రీ భగత్ చెప్పారు.

ఈ పరగణాలలో జనాభా మార్పిడికి అంగీకారం కుదిరినదా అని శ్రీ బలరాజ్ మధోక్ అడుగగా పరగణాల మార్పిడికే ఒప్పందం కుదిరినది కాని జనాభా మార్పిడి కాదని శ్రీ భగత్ సమాధానం చెప్పారు

కుటుంబ నియంత్రణలో హోమియోవైద్యులపాత్ర

న్యూఢిల్లీ డిసెంబర్ 4

కుటుంబ నియంత్రణ ప్రాధాన్యాన్నీ ఆవశ్యకతనూ ప్రజలకు తెలియజేయడం లోని మారుమూల గ్రామాలకూ ప్రదేశాలకూ వెళ్లిన ప్రజలకు తెలియజేసి వారి పాల్గొనేలా చూడటంలో హోమియో వైద్యులు నిర్వహించగల విధులూ, నిర్వహించదగిన పాత్ర ఏమిటో ఎత్తిచూపుతూ వివరమైన రేఖను రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించాలని కేంద్ర ప్రభుత్వం లో ప్రజారోగ్యం, కుటుంబ నియంత్రణ మంత్రిత్వశాఖ వారు సూచించారు

తగిన అర్హతలు గల హోమియోపతి వైద్యులందరూ కుటుంబ నియంత్రణ కార్యక్రమాలతో ప్రమేయం పెట్టుకునేటట్లు చూడవలసి దిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సూచిస్తుంది కుటుంబ నియంత్రణ వ్యవహారాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేసే ముఖ్యమైన సమావేశాలన్నిటికీ హోమియోపతి వైద్యులను తప్పనిసరిగా ఆహ్వానించవలసినదిగా కేంద్ర సూచించాలనుకుంటున్నది.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి హోమియోపతి వైద్యులందరి పేర్లతో ఒక పట్టిక తయారు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరనున్నట్లుతుంది ఈ వైద్యుల పద్ధతుల వైద్యానికి వస్తూన్న దేవారు భారీగా కూర్చునివున్న సమయం లో చదివిన గతి సందర్భాలు తెలుసుకునేదుకు నీలుగా కుటుంబనియంత్రణకు సంబంధించిన కరపత్రాలు వివరణ పత్రాల వంటివాటిని ఆవైద్యులకు పంపనున్నట్లుతుంది, అందుకు ఇష్టపడే హోమియోవైద్యులు, సంతాన నిరోధక సాధనాలను తమవద్ద అట్టిపెట్టుకునేందుకు అనుమతిస్తారు.

స్త్రీలు లూప్‌ను వేయించుకున్నగా వల్ల ఏవైనా ఇబ్బందులకు గురుఅయినట్లయితే అవసరమున్నంత వరకూ వారికి తగు సహాయం కల్పించేందుకు హోమియో వైద్యుల సహకారాన్ని పొందవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించడమవుతుంది

హోమియో వైద్య వ్యవహారాల సలహా సంఘ సమావేశంలో ఈవేళ ఇక్కడ వ సంగి మా. ప్రజారోగ్యం కుటుంబ నియంత్రణ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ గోవింద నారాయణ్ ఈ విషయాలు తెలియ చేశారు.

బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన అమలుకు కాంగ్రెస్ అయిష్టత

పి.సి.సి. అధ్యక్షుడు చుందర్ ప్రకటన

కలకత్తా డిసెంబర్ 4 (పిటిఐ)

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పరిపాలన అమలు జరగడం మామూలుగా కాంగ్రెస్‌కు ఇష్టంలేదని పి.సి.సి అధ్యక్షుడు డాక్టర్ ప్రఫుల్లచంద్ర చుందర్ నేడిక్కడ చెప్పారు.

రాష్ట్రంలోని మెజారిటీ సభ్యుల మద్దతుగల ప్రభుత్వం ఉన్న స్థితిలో దానిని కూలదోసి నివ్వాలని ఆయన పత్రికా విలేకరులతో చెప్పారు

అసెంబ్లీ స్పీకర్ కల్పించిన పరిస్థితిని మండి బయటపడటానికి మార్గం అలోచించాలని ఆయన చెప్పారు.

డాక్టర్ ఘోష్ మంత్రివర్గం కీలు బొమ్మ ప్రభుత్వం అన్న వాదనను కూడా ఆయన అంగీకరించలేదు.

పార్టీ వదలివెళ్ళి పోతారేమోనన్న భయంతో పి.డి.ఎఫ్‌లోని మొత్తం 17 మంది సభ్యులనూ మంత్రులను చేస్తే కాంగ్రెస్ ఏమి చేస్తుంది అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ. అలా జరిగితేకూడా డాక్టర్ ఘోష్ ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు ఆయనకు కాంగ్రెస్ మద్దతు ఉంటూనే ఉంటుందని అలా ఆయనకు బాగానం చేశామని శ్రీ చుందర్ చెప్పారు.

కాంగ్రెస్ ఒక ఉద్యమాన్ని నడపాలని ఆయన అన్నారు.

మంత్రివర్గాన్ని భర్తరఫ్ చేసే అధికారం గవర్నర్‌కు లేదని మాజీగవర్నర్ శ్రీ ఎ. పి. శైవ్ చేసిన ప్రకటనను తాను ఆమోదించానని దేశంలోని న్యాయశాస్త్రనిపుణులు చాలామంది గవర్నర్ చర్యను సమర్థించారని ఆయనచెప్పారు. మెజారిటీ సభ్యుల మద్దతులేని ప్రభుత్వం కొనసాగాలనడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అత్యంత కాదని శ్రీ చుందర్ చెప్పారు.

డాక్టర్ ఘోష్ మంత్రివర్గం కీలుబొమ్మ ప్రభుత్వం అన్న వాదనను కూడా ఆయన అంగీకరించలేదు.

పార్టీ వదలివెళ్ళి పోతారేమోనన్న భయంతో పి.డి.ఎఫ్‌లోని మొత్తం 17 మంది సభ్యులనూ మంత్రులను చేస్తే కాంగ్రెస్ ఏమి చేస్తుంది అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ. అలా జరిగితేకూడా డాక్టర్ ఘోష్ ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు ఆయనకు కాంగ్రెస్ మద్దతు ఉంటూనే ఉంటుందని అలా ఆయనకు బాగానం చేశామని శ్రీ చుందర్ చెప్పారు.

బొంబాయిలో 85వేల రూపాయల వజ్రాల అపహరణ

బొంబాయి డిసెంబర్ 4 (యు.ఎన్.ఐ)

దక్షిణ బొంబాయిలోని ఒక వజ్రాల వర్తకుని ఇంటిలో గత రాత్రి ముగురు వ్యక్తులు ప్రవేశించి 85 వేల రూపాయల విలువచేసే వజ్రాలను అపహరించారు.

గత రాత్రి 2-30 గంటలకు వజ్రాల వర్తకుడు శ్రీ జి. పి. సంగవానిఇంటికి వచ్చి తన పేరు హాజి అని చెపుతూ తలుపుతట్టాడు అవ్యక్తి తనకొమగోలు దారు ఏమోనని ఆ వర్తకుడు తలుపు తెరచాడు తలుపు తెరవటంతోనే అతని వెనుకనున్న ఇద్దరు వ్యక్తులు, ఇంటిలో ప్రవేశించి వర్తకుని నోటిలో పదో కుక్కి అతన్ని కట్టివేశారు. ఆ తరువాత అల్మారా గాలించి, ఇంట్లోనే ఉన్న వజ్రాలన్నిటినీ నిమకుని పారిపోయారని పోలీసులు తెలిపారు. దోపిడీకు దిగ్భ్రాంతి [illegible]

బ్రిటన్‌లో రైలుఇంజన్ డ్రైవర్ల సమ్మె

లండన్ డిసెంబర్ 4 (ఎ పి)

బ్రిటన్‌లోని 26వేల 000 మంది రైలు ఇంజన్ డ్రైవర్లు అర్ధరాత్రి నుండి "గో-స్లో" సమ్మె ప్రారంభించారు.

పాలను తీసుకువెళ్ళే రైలుతో ఇంజన్ డ్రైవర్ రైలుతో నడపడానికి నిరాకరించడంతో 20లక్షల పాలను ట్రక్కులలోకి ఎక్కించి వరఫరా చేయించడానికి ఏర్పాటుచేసారు. ముఖ్యమైన వస్తువులను ఆహారవస్తువులను తీసుకువెళ్లే రైలు వ్యాగన్లను వ్యవసాయదారులు రైలుతో వెళ్లకుండా అడ్డుకున్నారు.

సమ్మె ఫలితాలను మదింపు చేయడానికై ప్రధాని విల్సన్ నేడు మంత్రి వర్గ సమావేశం ఏర్పాటుచేసారు. బ్రిటన్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటించి సైనిక చర్యలను వైమానికదళం నిర్వహించాలను సివిల్ అధికారులకు సహాయంగా పనిలోకి తీసుకురావచ్చు నని తెలుస్తున్నది.

దేవరకొండ సమితిని కరువు ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి

పంచాయతీ సమితి తీర్మానం

దేవరకొండ, డిసెంబర్ 4

దేవరకొండ పంచాయతీ సమితిని కరువు ప్రాంతంగా ప్రకటించవలసిందిగా, కరువు నివారణకు సత్వర చర్యలు గైకొనవలసిందని. తక్కావీ ఇతర, లోయిల వసూళ్ళను వాయిదావేయాలనీ తెలిసి రద్దుచేయాలనీ ప్రభుత్వాన్నికోరుతూ స్థానిక పంచాయతీ సమితి గత నెల 29న జరిగిన సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించింది దేవరకొండ సమితి గ్రామాలలో ఈ సంవత్సరం వర్షాలులేక వరి, వుపాన పంటలు పూర్తిగా దెబ్బతిన్నవి. తెరువులు పాపులు కుంటలలో నీరు ఎండిపోయినది. గ్రామ గ్రామం కరవు తీవ్రంగా ఉన్నది. రైతులు వ్యవసాయ కూలీలు కరువు పరిస్థితి భయానకమైనదని ఆహారధాన్యాలధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయనీ పంచాయతీ సమితి సభ్యులు తీర్మానంలో పేర్కొన్నారు.

రాయబారుల నియామక విధానంపై లోక్‌సభలో ప్రతిపక్షాల విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (పి.టి.ఐ)

విదేశాలలోని భారత రాయబార కార్యాలయాలు పనిచేస్తున్న తీరును నేడు లోక్‌సభలో ప్రతిపక్షాలు విమర్శించాయి. ఈ కార్యాలయాలు మన దేశంలోని పరిస్థితులు ఆయాదేశాలలో పరిగానివరించడంలేదని అన్నాయి.

సమర్థనీయంగా పనిచేయలేని వారిని పోషించడానికై రాయబారులుగానియమిస్తున్నందుకు ప్రభుత్వాన్ని పలువురు సభ్యులు విమర్శించారు.

రాయబారుల నియామకాలు జరపడానికై పార్లమెంటు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించాలని పి ఎస్ పి సభ్యుడు శ్రీ కుందు కోరారు. అయితే విధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈసూచన మరొకసారి తోసిపుచ్చారు.

విదేశాలలోని మన రాయబార కార్యాలయాలు పనిచేస్తున్న తీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని ఆమె సమర్థనీయంగా పనిచేయడం లేదన్న మాట నిరాధారమని విదేశాంగ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ ఎం ఆర్ భగత్ చెప్పారు.

ఈ విషయంపై సభలో జరగంట పేపు జరిగిన చర్చలో శ్రీ ఎన్ జి రంగా శ్రీ భగత్ మర్పణ పడ్డారు. మంత్రి సమాధానాలు అసంపూర్ణంగా ఉన్నాయని స్వతంత్ర పార్టీ సభ్యుడు ఎత్తిచూపారు. ఆయన తనఅభిప్రాయాలు చెబుతున్నారు. కాని సమాధానాలు కాదు అని శ్రీ రంగా అన్నారు,

శ్రీ భగత్ ఎదురుదెబ్బతిస్తూ "ఆయన అభిప్రాయమే అడిగారు, నేను నా అభిప్రాయాన్ని స్పష్టంగా చెబుతున్నాను" అని అన్నారు

అంతకు ముందు కూడా శ్రీ రంగా తన విమర్శను ప్రధానిపై కేంద్రీకరించేస్తూ. విదేశాంగ వ్యవహారాల అదనపు బాధ్యతతో ఆమె సమతమవుతున్నారని అన్నారు. రెండు పెద్ద శాఖలు ఒకే మంత్రివద్ద అస్తవ్యస్తం కావడం వల్ల దేశానికి నష్టకలిగిస్తున్న దయనీయ పరిస్థితి నుండి విముక్తిని ప్రసాదించడానికై ఆమె దయదలచి విదేశాంగ వ్యవహారాల శాఖను మరొకరికి అప్పగించాలని ఆయన కోరారు.

శ్రీ భగత్ సమాధానం చెబుతున్నప్పుడు సభలోనున్న శ్రీమతి ఇందిరాగాంధి శ్రీ రంగా కోర్కెన్ని పట్టించుకోలేదు.

అధికారులపై అవినీతి ఆరోపణల విచారణ

న్యూఢిల్లీ, డిసెంబరు 4

దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ శాఖాలకు కేంద్ర పేరవరిశోధన సంస్థ బహిరంగ విచారణ జరపటానికై గడచిన అక్టోబరు నెలలో తీసుకున్న 186 కేసులు 45 మంది గెజిటెడ్ అధికారులు 218 మంది ఇతర ప్రభుత్వోద్యోగులకు సంబంధించి ఉన్నాయి

ఈ గెజిటెడ్ అధికారులలో ఆరుగురు ఆదాయపు పన్ను శాఖకు, నలుగురు రైల్వేలకు ఇద్దరు సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటుకు. ఇద్దరు మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసుకు ఇద్దరు తపాలాశాఖకు. ఇద్దరు డి.జి.టి.పి.డి. ఒకరు రక్షణ సర్వీసుల శాఖకు ఉత్పత్తి-సరఫరాలశాఖకు నలుగురు కేంద్ర పాలిత ప్రాంతాలకు, 12 మంది పబ్లిక్ రంగ లో యేర్పాటు చేయబడిన సంస్థలకూ 10 మంది ఇతర మంత్రిత్వశాఖలకు విభాగాలకు చెందినవారు ఉన్నారు.

రెండు కేసుల విషయంలో వలపన్ని ప్రభుత్వోద్యోగులు లంచం పుచ్చుకుంటుండగా పట్టుకున్నారు.

సమీక్షాకాలంలో 86 కేసుల విషయంలో దర్యాప్తుపూర్తిచేసి అభియోగ పత్రాలను దాఖలు చేశారు. దుర్నడత మోసం నమ్మకద్రోహం మొదలైన నేరాలకు నలుగురు గెజిటెడ్ అధికారులు 19మంది ఇతర ప్రభుత్వోద్యోగులపైన అభియోగ పత్రాలను దాఖలు చేశారు.

గడచిన అక్టోబరు నెలలో 18 కేసులలో చార్జిషీటు సమర్పించడం జరిగింది. ఒక గెజిటెడ్ అధికారుడు, 9 మంది ఇతర ప్రభుత్వోద్యోగులు, ఐదుగురు ప్రైవేట్ వ్యక్తులకు జైలుశిక్ష, మొత్తం 11,274 రూపాయలు జుల్మానా విధించబడింది.

వడిచర్ల-నవాబుపేట పంచాయతీ ఉపఎన్నిక

(అంధ్రభూమి విలేకరి)

జనగామ, డిసెంబర్ 4

వడిచర్ల-నవాబుపేట పంచాయతీ బోర్డులోని ఒక సభ్యుని మృతికారణంగా ఈ సభ్యుడు ఎన్నికైన నియోజక వర్గంలో గత గురువారంనాడు ఉప ఎన్నిక జరిగినది ఈ ఎన్నికలో శ్రీ డి. శ్రీ రాంరెడ్డి వడ్ల సోమయ్య మధ్య పోటీ జరిగినది. శ్రీ రాంరెడ్డి ఎన్నికైనారు. శ్రీ రాంరెడ్డికి 164 ఓట్లు రాగా, పరాజయం పొందిన వడ్ల సోమయ్యకు 61 ఓట్లు మాత్రమే వచ్చినవి.

రక్షణనిధికి కోట్లమేరకు విరాళాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 4

జాతీయ రక్షణనిధి గతనెల అరువరకు రూ. 80.54 కోట్ల మొత్తం విరాళాలు అందాయి. ఇందులో 1965 సెప్టెంబరు 1వ తేదీనుంచి రూ. 19.91 కోట్లు విరాళాలుగా సమాలు అయిందిరూ. 1.16కోట్లు విలువమేరకు బంగారం వెండి విరాళంగా అందింది.

1967 సంవత్సరం నెల ఆరువరకు 24 74 లక్షల గ్రాముల బంగారం నగలు ఆభరణాలు. 16 65 లక్షల గ్రాముల వెండి వస్తువులు ఆభరణాలు జాతీయ రక్షణనిధికి విరాళంగా అందింది.

ధరలను తగ్గించాలని రిపబ్లికన్ పార్టీ విజ్ఞప్తి

(అంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 4

ఆహార ధాన్యాలు ఇతర నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ నిన్న ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఫ్రాన్ మార్కెట్ జరుపుతున్న వారిని అరెస్టుచేసి నిర్దాక్షిణ్యంగా శిక్షించడానికై ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించింది. మెమొరాండమ్ రాష్ట్ర పరిహద్దు ప్రాంతాలలోని తనిఖీ కేంద్రాలు సరిగా పనిచేసేటట్లు చూడాలని ప్రభుత్వాన్ని ఆపార్టీ కోరింది.

తెలంగాణాలో విద్యార్థులతీరాలను అన్యాయంగా ఎక్కువచేసారని ఇప్పుడు తగ్గించిన జీతం వలన మీ పరిస్థితి ఉందని పార్టీ తెలియ జేసింది, తెలంగాణా వెనుకబడి ఉండడం కారణంగాపూర్వపు జీతాలను తిరిగి అమలు జరపాలని కోరింది.

దివంగత జానికి ఎక్కువవుతున్న రిక్రూట్‌మెంటు. నిరుద్యోగంపట్ల వక్ర విధానాన్ని ప్రకటించి, తగిన కారణం లేకుండా అధికారులు, నిబ్బందిని రిక్రూట్ చేయరాదని విజ్ఞప్తి చేసింది.

పూర్వం ఉన్న చార్జీలచే తిరిగి ప్రవేశపెట్టవలసినదిగా ఆర్. టి. సి, అధికారులకు విజ్ఞప్తి చేసింది.

శాసన సభ్యులు శ్రీ బి.వి. రమణయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాయబారులు నియామక విధానంపై లోక్‌సభలో ప్రతిపక్షాల విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (పి.టి.ఐ)

విదేశాలలోని భారత రాయబార కార్యాలయాలు పనిచేస్తున్న తీరును నేడు లోక్‌సభలో ప్రతిపక్షాలు విమర్శించాయి. ఈ కార్యాలయాలు మన దేశంలోని పరిస్థిత

వాణిజ్యభూమి

బొంబాయి మార్కెట్‌లో ఆముదాల ధర తగ్గుదల

బొంబాయి, డిసెంబర్ 4

బొంబాయి స్టాక్ మార్కెట్‌లో వేరు ముగింపు ధరలు మిశ్రమ ధోరణిలో ఉన్నాయి స్టాండర్డ్ మిల్స్ ఇండియన్ బిరన్స్ బాటాల ధరలు పెరుగుదల చూపగా కేమన్ రేయాన్స్, సెంచరీమిల్స్ బాటాలధరలు తగ్గుదల చూపాయి. నిదానంగా ప్రారంభమైన ధరలు క్రమేణా సంకుచిత మార్పులు చెంది ముగింపు వేళకు మిశ్రమ ధోరణిలో ఉన్నాయి

సెంచరీమిల్స్ బాటాలో అమ్మకాలు విరివిగా జరగడంతో బాటాధర తగ్గగా బాలాస్టీల్ కంపెనీ కొనుగోలు ఉత్పత్తి తగ్గుదల చూపిన కారణంగా బాటాస్టీల్ ధర తగ్గుదల చూపింది.

స్టీల్స్‌లో టాటా ఆర్డినరీ బాటాల ధర హెచ్చుస్థాయిలో 95-80 వద్ద ప్రారంభమై 96-25 తగ్గింది. ఇండియన్ బిరన్స్ బాటాలధర 14-31 నుండి 15-00కు పెరిగింది.

కెమికల్స్‌లో స్టాండర్డ్ మిల్స్ బాటాల ధర 16-00 పెరుగుదలతో 512-00 వద్ద ప్రారంభమై 505-56 తగ్గి చివరకు స్థిరంగా ముగింపుధర స్థాయిలో 506 50వద్ద ముగిసింది. సెంచరీమిల్స్ బాటాల ధర హెచ్చు స్థాయిలో 528-00 వద్ద ప్రారంభమై 4-00 తగ్గుదలతో 520-00 వద్ద ముగిసింది. స్వదేశీ 2-50 తగ్గి 174-50 వద్ద ముగియగా కోహినూర్ 171-00 బొంబాయి డైయింగ్ 44-10 తగ్గాయి సెంట్రల్ ఇండియా బాటాలధర 1 00 తగ్గి 47-50 వద్ద ముగిసింది

మిశ్రమ జాబితాలో కేమన్ రేయాన్స్ బాటాలధర 398-00 నుండి 388-00కు తగ్గి చివరకు 6 50 తగ్గుదలతో 390-00వద్ద ముగిసింది ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 890-తగ్గి 180-00 వద్ద, వోల్టాస్ 2-00 తగ్గి 217-00 వద్ద బాటా ఇండస్ట్రీస్ 1-50 తగ్గి 194-50వద్ద, ఇండియన్ టెలిఫోన్ 1-50 తగ్గి 196-00 వద్ద ముగియగా గ్వాలియర్ రేయాన్స్ 28-24కు బాటా కెమికల్స్ 20-00కు, ఫిడియాస్టిమ్ 14-72కు, ప్రీమియర్ ఆటో 55-50కు హిందుస్తాన్ మోటార్స్ 14-00కు.

పబ్లిక్ నోటీస్

ఇందుకు సంబంధించిన వారందరికి

హైదరాబాద్ పట్నము బాలానగర్ నగర్ రోడ్ ప్రాంతంలోవున్న భూములు, విక్రయదారు పేరుకు ఎదురుగా చూపిన వివరములుగల భూములను కొన్నట్లు, ఇందిరాగాంధీ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ యొక్క ప్రతినిధులు అర్థయితుడు, కార్యదర్శి కొనుటకు నిశ్చయించుకొని అడ్వాన్సు సైతం చెల్లించి యున్నారని సంతకంచేసిన వారందరికి తెల్పనైనది.

పైన తెల్పిన ఆస్తికి ఎవరికైనా సరియైన అర్హత, ఆక్షేపణ వున్న యెడల ఈ నోటీసు తేదీనుండి పదిరోజులలోపు వారికుగల ఆక్షేపణలు అర్థతరముల దస్తావేజులను జాతపూర్వకంగా దిగువ తెల్పిన వారికి అందజేయవలెను లేనియెడల పై భూములకు ఎట్టి అర్థతలు లేవని తలచి అమ్మకం రిజిస్టరీ పూర్తిచేయు చుకొందును.

విక్రయదారు పేరు	సర్వే నెంబరు	భూమి విస్తీర్ణం ఎకరాలలో
పి. బాబూరావు, జి. అప్పిరెడ్డి, జి. ఎస్. ఎస్. రావు	68 (కొంతభాగం)	5-00
కె. శ్రీదయ్య	80	17-09
[illegible]	81	14-22
కె. సూర్యయ్య	82	15-29
పి. రాజు వీరయ్య	83	17-25
ఎ. వీరన్న	84	27-34
బాబూరావు	85	21-14
కె. రాజయ్య	86	19 28
ఎ. పి. వి. రాజా పి. బాబురావు, జి. వి. వి. సూర్యనారాయణ	87 (భాగం)	11-00

(సం) ఎ వి రాధాకృష్ణ
అడ్వొకేట
1-26-886/ఎ (గైడ్స్ గేట్ వద్ద)
నగర్ మహాలీ రోడ్ రోమల్ గూడ,
హైదరాబాద్-29
(HINDUSTAN)

కాకా ఆయిల్స్ 42 00కు తగ్గాయి. ఆయిల్ ఎక్సెల్ సిమెంట్ 180-00కు బొంబాయి బర్మా 42-00కు స్వల్పంగా పెరిగాయి వోల్టాస్ 2 00 పెరిగి 217-00వద్ద హాల్టన్ సుగర్స్ 3-00 పెరిగి 96-00వద్ద ముగిసాయి

నగదు జాబితాలో సింథటిక్స్ అండ్ కెమికల్స్ 1-00 తగ్గి 86-00 వద్ద, బరోడా రేయాన్స్ 1-00 తగ్గి 76-00 వద్ద ముగిసాయి.

నూనెగింజల ధరలు

బొంబాయి, డిసెంబర్ 4

బొంబాయి నూనెగింజల మార్కెట్‌లో ధరలు ముగింపు వేళకు తగ్గుదల చూపడం విశేషం ఈ రోజు మొత్తం మీద హెచ్చు స్థాయిలో ఉన్న ఆముదాలధర చివరకు తగ్గింది రెడీ ధరల మార్కెట్‌లో వేరుసెనగధర స్వల్పంగా పెరుగుదల ధోరణి కన్పించగా ఇతర జాతిధరలు ఇంచుమించు మారుతేకా ముగిసాయి. మొత్తం మీద ఆముదాలలో 2 వేల కాంటాల వ్యాపారంజరిగి ధోరణి నిశ్చలంగాఉంది

ఆముదాలధర (మార్చి) హెచ్చు స్థాయిలో 146-00 వద్ద ప్రారంభమై ముగింపువేళకు 143-87కు తగ్గింది.

వేరుసెనగ రెడీధర 76 00 వేరుసెనగ మూవ రెడీధర 81-80

ఆవిసెలధర (ప్రిపిల్) 162-25

హైదరాబాద్ స్టాక్ మార్కెట్

హైదరాబాద్, డిసెంబర్ 4

ఈ వారంలో ప్రారంభ రోజు నేడు హైదరాబాదు స్టాక్ మార్కెట్‌లో వ్యాపారం మందకొడి ధోరణిలో ప్రారంభమై నికరంగా బాటాలలో మాత్రం బేరాలు జరగక అన్ని కంపెనీల బాటాల ధరలు కిందటి ముగింపుధరల స్థాయిలోనే ఉన్నాయి

ముగింపు ధరలు (డిసెంబరు 4)

ఆర్డినరీ బాటాల జాబితా

కెమికల్స్ ఆయిల్స్: ఆజమ్‌జాహామిల్స్ 27-00; ఎస్ ఎస్ కె 1-00; సిరిల్క్ 5-62. ఉస్మాన్ షాహి 15-00 మార్గల్ మిల్స్ 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00 కెనగర్ కెమికల్స్ 100-00; తెలంగాణా స్పిన్నింగ్ 10-00. విజయా స్పిన్నింగ్ 10-00; ఆంధ్రా బాటన్ 100-00 మదనపల్లి స్పిన్నింగ్ 25-00 సూపర్ స్పిన్నింగ్ 100-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మ్యూటికల్స్ 10-50, కెమికల్ అండ్ పెర్ఫ్యూమరీస్ 6-00 బయోకెమికల్ అండ్ పెస్టిసైడ్స్ 8-10, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 9-12 హిందుస్తాన్ పోలిమర్స్ 100-00.

పేపర్స్:- సర్వోదయ పేపర్ 11-00 ఆంధ్రప్రదేశ్ పేపర్ 100 00.

సుగర్స్ - నిజామ్‌సుగర్ 42-50.

ఇంజనీరింగ్స్:- అల్విన్ మెటల్స్ 11-25 మోడ్రన్ ఇండియా 10-00, ఆంధ్రా కాంతి 10-00.

మిశ్రమ జాబితా:- సింగరేణి కాలరీస్ 8-40 పటేల్ సుల్తాన్ 20-80, (ఎక్స్‌డివిడెండ్) తుంగభద్రా ఇండస్ట్రీస్ 18-08. హైదరాబాదు రోలర్ ఫ్లోర్ 5-75. హైదరాబాదు అల్యూమినియం సిమెంట్ 82-00 పన్నమ్ సిమెంట్స్ 92-00. ఇండియన్ టెలిఫోన్ 108-88 ఆటోపిన్ లిమిటెడ్ 46-00 శ్రీరామ్ రిఫ్రిజిరేషన్ 10-00, ఉషాఫ్లోర్ 10-00. పెరోల్ ఆలాయ్స్ 100-00.

ప్రిఫరెన్స్ జాబితా జాబితా:-

కెమికల్స్ ఆయిల్స్:- సిరిల్క్ 6 శాతం 126-00 ఎమ్మిగనూరుస్పిన్నింగ్ 9 5 శాతం 100-00 సూర్యలక్ష్మీబాటన్ 9 5. శాతం 100-00 కెనగర్ కెమికల్స్ ఆయిల్స్ 9 5 శాతం 100-00. తెలంగాణా స్పిన్నింగ్ 9 8 శాతం 10.00, విజయాస్పిన్నింగ్ 9 5 శాతం 100-00 ఆంధ్రాబాటన్ 9 5 శాతం 100-00; మదనపల్లి స్పిన్నింగ్ 9.5 శాతం 80-00, సూపర్ స్పిన్నింగ్ 10 శాతం 100-00

మిశ్రమ జాబితా:- నిజామ్‌సుగర్ 6 శాతం 8-00. ఆంధ్రప్రదేశ్ పేపర్ 9 శాతం 100-00, పటేల్ సుల్తాన్ 7 శాతం 74-00; సర్వమ్ సిమెంట్ 9.8 శాతం 92-55, ఆంధ్రా కాంతి 9 5 శాతం 100-00; ఉషాఫ్లోర్ 10 శాతం 100-00 పెరోల్ ఆలాయ్స్ 5 శాతం 100-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976 88-00, 4 1/2శాతం(1974) 88-00, 4 1/4 శాతం (1970)90-00; (1972) 92-00, 4 శాతం (1968) 94-00 (1969) 92-00. (1971) 86-00; 5 1/2 శాతం (1977) 90-00 (1978)92-00 5 3/4శాతం (1979 92-00.

హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1968) 97-00

విద్యుచ్ఛక్తిబాండ్లు:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిద్యుచ్ఛక్తిబాండ్లు 4 1/4శాతం (1970 92-00, 4 3/4 శాతం (1975) 94-00; 5 శాతం (1976) 92-00. (1977) 87-00 (1978) 100-00.

డిబెంచర్లు:- మంగళ్‌పల్లి ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

రైల్వేలు:- ఎస్ ఎస్. రైల్వే 5 శాతం 210-00. ఎస్ ఎస్. రైల్వే 6 శాతం 220-00

నగర మార్కెట్

హైదరాబాద్, డిసెంబర్ 4

రెడీ ధరలు:-

ఆముదాలు (48-00.
ఆముదం 34-25.
వేరుసెనగ 124 00
వేరుసెనగ మూవ 81-00.
వేరుసెనగ పిట్టు 86-00.

యూనిట్ ధర

బొంబాయి డిసెంబర్ 4

రేపటిరోజున యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా యూనిటు అమ్మకపు ధర 10-30 కి కొనుగోలు ధర 10-00లో మార్పులేదు.

బొంబాయి మార్కెట్

సోమవారం, 4.12.1967

వెండిరెడి	492-00
ఆవనూనె	375-00
మిరియాలు	194-00
పొగరవము	7700-00
పుదీన	88-00
కర్పూరం	27-00
కొబ్బరిమూవ	66-75

మూవెగింజలు రెడి

వేరుసెనగ పెద్దది	76-00
విజా	77-00
కోరమాండల్ రెడి	81-00
వేరుసెనగ మూవ	82-30
ఆవిసె చిన్నవి	86-00
ఆవిసె పెద్దవి రెడి	91-00
ఆవిసెమూవ రెడి	88-50
ఆముదాలు (మ్రబాసి	76-00
ఆముదాలు పెద్దవి	75-00
ఆముదంమొదటి	90-00
ఆముదంరెండవ	85-00

భద్రాచలంలో ఇందిరాగాంధీ బొమ్మ దహనం

(ఆంధ్రభూమి విలేఖరి)

భద్రాచలం, డిసెంబర్ 4

అతివాదపక్ష కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ బొమ్మను ఊరేగిస్తూ వీధులవెంట నినాదాలతో తిరిగారు. కాలిబాటలోయున్న పేళాతిచౌకు వద్ద ప్రధాని బొమ్మను తగులబెట్టారు.

సుమారు 500 మంది ఊరేగుతూ ధరలు అదుపు చేయి దాన్ని యస్ కి ఓల కరువుభత్యాలు హెచ్చించాలని, బెంగాల్ హర్యానా పంజాబు తదితర కాంగ్రెసేతరరాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వం సభ్యులతో వ్యవహరించాలని నినాదాలు రేపారు

రెడియో కార్యక్రమాల నిర్వహణలో చేయూతకు హామీ

(ఆంధ్రభూమి విలేఖరి)

భద్రాచలం, డిసెంబర్ 4

గ్రామీణ రేడియో గోష్ఠి ఎన్నికల కార్యక్రమ కార్యకర్తలు బార్గీపాడు, పినపాక గ్రామాలలో గోష్ఠి అధ్యక్షుడు శ్రీ కోటి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగాయి

కాకు అన్నిటికు అవసరంధర కాకాలి కాని గోష్ఠుల సభ్యోద్దేశాలను వివరించారు సభ్యులు రేడియో కార్యక్రమాలను అరివి చదంలో తమ సహకారాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు

సామాన్య రైతులకు తోడ్పడని సహకారోద్యమం నిష్ప్రయోజనం

ఆహారమంత్రి జగజీవన్ రామ్ అభిభాషణ

న్యూఢిల్లీ డిసెంబర్ 4 (యు.ఎన్.ఐ.)

దేశంలో కొందరు అవకాశవాదులు కొంతమంది సమర్థులైన రైతులకు సహకార సంఘాలు పనిచేసేటట్లు చేస్తున్నారు కాని సామాన్య రైతులకు ఈ సహకార సంఘాలు ఏ విధమైన ప్రయోజనం చేకూర్చడం లేదని కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ అన్నారు.

కనీసధరకిస్తామని [illegible] రైతులు [illegible] ఆహారధాన్యాలు [illegible] ఆహారశాఖ [illegible] ఆదుకోవడానికి [illegible] అన్నారు.

ఆదివారం సాయంత్రం ముగిసిన జనరల్ బాడీలో మాట్లాడుతూ ఆయన ఈ విధంగా అన్నారు

దేశంలో సహకార సంఘాలు [illegible] అభివృద్ధి [illegible] ప్రత్యేకించి [illegible] ఆహారధాన్యాలు [illegible] ఆదుకోవడానికి [illegible] అన్నారు.

[illegible] ఆహారధాన్యాలు [illegible] ఉత్పత్తి, [illegible] ఆహారధాన్యాలు [illegible] ఆహారధాన్యాలు [illegible] ఆహారధాన్యాలు

నేడే చూడండి!

శేఖా అండ్ మురళి ఆర్ట్ పిక్చర్స్

దేవత

ఎన్. టి. రామారావు భానుమతి వాగయ్య. పద్మశ్రీభాషం

అప్సర-లాల్ దర్వాజ హైద్రాబాద్

రోజూ 2-30, 6-00, 9-30గం.

110వ సంయుక్త రోజు

దీపక్-హైదరాబాద్

అంజలి-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు 1 45 5-45 9 30

మాతవ: అంజలి (సికింద్రాబాద్) లో 2 రోజులు మాత్రమే.

-ఉషా రిలీజ్

జయప్రదమైన 6వ సంయుక్త వారం

దిల్ షాద్ అలంకార్

హైదరాబాద్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు

2-30, 6-00, 9-30

మరియు లక్ష్మి వరంగల్

—ఉషా రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!!

మీ హృదయం మీటిన రాగం-మీ అభిరుచికి హితమైన సుమధుర సంగీతం సుఖదుఃఖాల అనురాగబంధాల మనోహర పరిణామ చిత్రం

సుభాషిణి ఆర్ట్ పిక్చర్స్

ఆడపడుచు

కథ: ఎల్ వి ప్రసాద్ మాటలు: కె ప్రత్యగాత్మ సంగీతం: టి చలపతిరావు

నిర్మాత దర్శకుడు: కె. హేమాంబరధరరావు

ఎన్. టి రామారావు రేలంగి. పద్మనాభం శోభన్ బాబు చదలవాడ, గీతాంజలి. రాధాకుమారి

అతిథినటులు: కృష్ణకుమారి, హరనాథ్. నాగభూషణం

కమల్ రీగల్ మనోహర్ సరోజ్

హైద్రాబాద్ - ఖైరతాబాద్ సికింద్రాబాద్ వరంగల్

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

పూర్ణారిలీజ్

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors of the Deccan Chronicle, Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry.

మిత్రుల ఒత్తిడి వల్లనే అధ్యక్ష పదవికి అంగీకారం

మైసూరు ముఖ్యమంత్రి నిజలింగప్ప వివరణ

బెంగుళూరు, డిసెంబర్ 4 (పి.టి.ఐ)

కాంగ్రెస్ అధ్యక్షపదవికి అభ్యర్థిగా నిలబడడానికి తనను అంగీకరించవలసిందిగా ఢిల్లీలోని తనమిత్రులు తనపై బలప్రయోగం చేయడమొక్కటేమినహా "అన్నిరకాల వత్తిడులు" చేయడానికి ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప కేడర్కుడ చెప్పారు.

తాను నిలబడకపోతే ఈపదవికి పోటీ జరిగితీరుతుందని వారి భయమని. ఈ సూచనలు తానుఅంగీకరించడానికి ఇదొక కారణమని ఆయన చెప్పారు.

శ్రీ నిజలింగప్ప ఆమోదం పొందడానికి ముందు ఢిల్లీలో కలిగిన పరిణామాలవల్ల శ్రీ కామరాజ్ ఇన్నుడు కావడానికి కారణమేమిటన్న ప్రశ్నకు సమాధానంచెబుతూ, ప్రారంభంలో ఈ పదవిని స్వీకరించడానికి తాను అంగీకరించలేదని ఇదే శ్రీ కామరాజ్ కుపితుడు కావడానికి కొంతవరకు కారణమని ఆయన అన్నారు.

"నేను దీనికి అంగీకరించేలా చేయడానికై అర్ధరాత్రివేళ జరిగిన సమావేశంలో వారు పలువిధంగా ఎత్తులువేసి వలవన్నారు. శ్రీ కామరాజ్ కూడా అంగీకరించేవరకు వివిధమూ ప్రతిక్షణం దాగా పోనియరాదని నా మిత్రులకు చెప్పాను. నేను కామరాజ్‌తో మాట్లాడడం అవసరమనికూడా వారికిచెప్పాను దీనికి వారు అంగీకరించారు. ఈవార్త ప్రతిక విలేకరులకు పలువిధంగా వేశారు. ఉదయం ప్రతికలలో ఈవార్త ప్రచురితం కావడంవల్ల శ్రీ కామరాజ్ ఆశ్చర్యపోవడం సహజమే. అయినప్పటికీ మద్దతులేకుండా నేను పనిచేయనని అదేరాత్రి ఈ తతుముందు నేను ఆయనకు తెప్పాను. ఉదయమేవచ్చి తనను కలుసుకోవాలని శ్రీ కామరాజ్ నన్ను కోరారు." అని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

తన ఎంపిక శ్రీ కామరాజ్‌కు అసంతృప్తి కలిగించలేదని శ్రీ నిజలింగప్ప చెప్పారు. అయితే ఇది జరిగిన పద్ధతి ఆయనకు కోపం కలిగించింది. కామరాజ్ నిర్ణయించు కొన్న తేదీ కంటె ఒక రోజు ముందుగానే తనను ఢిల్లీ రమ్మని శ్రీ కామరాజ్ కోరారని శ్రీ నిజలింగప్ప చెప్పారు. అయితే ఇలా పిలవడానికి గల కారణమేమిటో ఆయన చెప్పలేదని "ఇక్కడ కొంత పని ఉన్నది" అని మాత్రమే తనకుచెప్పారని శ్రీ నిజలింగప్ప వివరించారు.

అయితే కొందరు పత్రాగం పత్రాలు రాసి. ప్రధాని ఒటిగాఉన్నప్పుడే కామరాజ్‌తో మాట్లాడాడాని ఆ తరువాత కొద్దివారాలోపే ముందేమి అనుకోకుండానే వచ్చినట్టు ఒక్క రొక్క రే రావడం ప్రారంభించారని అరడజను మంది చాదావుగా తనను ఘెరావ్ చేసి నంత పని చేశారని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

అర్ధ రాత్రివేళ జరిగిన ఈ సమావేశానికి తనను కూడా ఆహ్వానించి ఉండవలసిందనేదే శ్రీ కామరాజ్ వాదనే అని ఆయన చెప్పారు

నిత్యమాతన చైతన్యంతో లక్ష్యసిద్ధి కోసం కృషి చేయడమనే గుణాలను నిర్లక్ష్యం చేయడంవల్ల కాంగ్రెస్ బలహీనపడింది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారినంతవరకు, చైతన్యం. లక్ష్యసిద్ధిని వంతరించుకోనంత వరకు, నిరంతరం పని చేస్తూ, సమస్యలను ఎదుర్కోవడానికి సిద్ధపడనంత వరకు ప్రజా సంస్థ జయ ప్రదంగా ముందుకు పోజాలదని. ఈ గుణాలు తనలో చాలా స్వల్ప పరిమితిలో నే ఉన్నాయని. అయినప్పటికీ తనచుట్టూ ఉండే మిత్రులమద్దతు సహకారాలతో ఈ లక్ష్యాలను చేరవేర గలనని ఆశిస్తున్నానని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

మైసూరు రాజనపథ శీతాకాల సమావేశం డిసెంబర్ 16వ తేదీన మొదలవుతుందని. ఆ తరువాతనే మాతన మంత్రివర్గం ఏర్పడుతుందని శ్రీ నిజలింగప్ప స్పష్టం చేశారు.

బెంగాల్‌లో మరి 8 మంది మంత్రుల ప్రమాణస్వీకారం

కలకత్తా డిసెంబర్ 4 (పి.టి.ఐ)

పశ్చిమబెంగాల్ మంత్రివర్గసభ్యులుగా మరి ఎనిమిదిమందిచేత గవర్నర్ శ్రీ ధర్మవీర నేడు ప్రమాణస్వీకారంచేశారు.

కొత్త మంత్రులలో నలుగురు కేబినెట్ మంత్రులు, మిగిలినవారు సహాయ మంత్రులు.

కొత్తమంత్రులందరు ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ ఫ్రంట్‌కు చెందినవారు.

బెంగాల్ మంత్రివర్గసభ్యుల సంఖ్య 11 పెరిగింది.

యు. ఎఫ్. ప్రభుత్వాన్ని గవర్నర్ బర్తరఫ్ చేసిన అనంతరం నవంబర్ 21వ స్పీకర్ శ్రీ బిజయ్ బెనర్జీ ప్రమాణ స్వీకారంతోత్వానికి హాజరు కాలేదు.

తనకు ఈరోజు ఉదయమే ఆహ్వానం అందినదనీ. అయితే మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే వారి పేర్లు దానిలో లేవనీ ఆయన చెప్పారు.

బెంగాల్ పై చర్చ

(1వ పేజీ తరువాయి)

పక్ష పక్షులు నిందోక్తులు. అతిశయోక్తులతో ప్రసంగించడం తప్ప గవర్నర్ చర్యకు వ్యతిరేకంగా రాజ్యాంగ సంబంధంగాగానీ. రాజకీయంగా గాని అంగీకార యోగ్యమైన కారణమేదీ చెప్పలేక పోయారని శ్రీ చవాన్ అన్నారు.

కేంద్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయడానికై రాష్ట్రపతి తన అయిష్టతను వినియోగించుకోవాలని ప్రతిపక్షాలు కోరాయి. అంటే ఈ కోరిక ద్వారా మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసే అధికారం గవర్నర్‌కు ఉన్నదని అని అంగీకరించాయి అని శ్రీ చవాన్ తెప్పారు.

రాష్ట్రపతి ఎన్నికపుకారని, గవర్నర్ ఎన్నిక కారని అయిన చెప్పారు

మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలని గవర్నర్ ఒక పార్టీ నాయకుడిని ఆహ్వానిస్తూనారంటే గవర్నర్ కేవలం నామమాత్రమైన అధిపతికాదని ఆయన ముఖ్యమంత్రి సలహానుమనరించి మాత్రమే పనిచేసే వారుకారని స్పష్టమవుతూనే ఉంది అని శ్రీ చవాన్ చెప్పారు

డాక్టర్ పి. సి. ఘోష్ వంటివ్యక్తిని శ్రీ హిరేన్ ముఖర్జీ నీవమైన పదజాలంతో విమర్శించడంపట్ల శ్రీ చవాన్ తీవ్రంగా ఆక్షేపించారు కమ్యూనిస్టులు బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని సమర్థించడానికి యాతన పడుతున్న రోజులలో డాక్టర్ ఘోష్ స్వాతంత్ర్యం కోసం పోరాడారని ఆయన జీవితంలో చాలా భాగం జైలుపాలు కారపోశారని శ్రీ చవాన్ చెప్పారు.

ఇండిపెండెంటు పక్షుడు అచార్య జె. బి. కృపలానీ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ స్పీకర్ ఒకానొక పార్టీకి చెందినవాడనీ అందుకే ఆయన అసెంబ్లీ అభిమతానికి విరుద్ధంగాఅసెంబ్లీ సమావేశాన్ని వాయిదా వేశారని అన్నారు.

ప్రభుత్వం వ్యాయ సమ్మతంగా నిర్మితమైనదా కాదా అని నిర్ణయించే బాధ్యతను తన నెత్తిమీద వేసుకొన్న స్పీకర్ ప్రజాస్వామిక చరిత్రలో ఎక్కడా కనిపించదని శ్రీ కృపలానీ అన్నారు.

ఈవ్యాఖ్యనట్లు కమ్యూనిస్టుపక్షపు అభ్యంతరం చెప్పారు. ప్రతిపక్షాలన్నీ వ్యాఖ్యానించాయని. పార్లమెంటు పక్షులందరూ. పక్ష వెలువల వ్యాఖ్యానాలు చేశారని శ్రీ కృపలానీ అన్నారు స్పీకర్ శ్రీ నంజప్పరెడ్డి శ్రీ కృపలానీ వాదనను సమర్థించారు.

శ్రీమతి మనేకా కృపలానీ (కాం), శ్రీ ఎస్. కె. పాట్నీ (కాం), శ్రీ సమర్ గుహ (పి. ఎస్. పి.) శ్రీ శశిరంజన్ (కాం) పక్షపాతులుకూడా చర్చలో పాల్గొన్నారు

వాగ్వివాదంలో శ్రీ భూపేశ్ గుప్త చర్చ ప్రారంభించారు: మంత్రి వర్గాన్ని బర్తరఫ్ చేసే అధికారం గవర్నర్‌కు లేదని ఆయన వాదించారు. గవర్నర్ గైకొన్న ఈచర్య, అయన సైన్యాన్ని పిలిపించం "ఒకరోజు సైనికనియంతృత్వం నర్పడడానికి ఆహ్వానం" అని ఆయన హెచ్చరించారు.

గవర్నర్‌ను అభినందించడానికి రాజ్యాంగంలో అవకాశం లేనందున, తాను ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టవలసి వచ్చిందని శ్రీ భూపేశ్ గుప్త చెప్పారు

శ్రీ చవాన్ సమాధానం చెబుతున్నప్పుడు అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నిరేన్ ఘోష్ పదేపదే అడ్డుతగిలారు సభ్యుడు బయటికి వెళ్ళిపోవాలని ఆదేశించవలసి వస్తుందని వైస్ చైర్మన్ శ్రీమతి వయొలెట్ అల్వా హెచ్చరించవలసి వచ్చింది.

పశ్చిమ బెంగాల్‌లో మధ్యంతర ఎన్నికలు జరిపించడానికి కాంగ్రెసు ఎందుకు వెనుకాడుతున్నదని శ్రీ దేవప్రకాశ్ నిస్సా ఎస్. ఎస్ పి ప్రశ్నించారు.

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టాలన్న ధోరణి అర్థరహితమని. అసెంబ్లీలో మెజారిటీ సంఖ్య 148 మంది సభ్యుల మద్దతుగల డాక్టర్ ఘోష్ మంత్రివర్గాన్ని కొనసాగించడం కేంద్ర ప్రభుత్వ విధి అని మాజీ న్యాయమూర్తి శ్రీ దేవప్రకాశ్ ముఖర్జీ అన్నారు.

బెంగాల్ స్పీకర్ నిర్ణయంపై చర్చకు అభ్యంతరం

పశ్చిమబెంగాల్ పరిస్థితిపై హోమ్ శాఖ మంత్రి శ్రీ చవాన్ ప్రతిపాదించిన తీర్మానంపై చర్చ జరగకుండా విరోధించడంలో నేడు ప్రతిపక్షసభ్యులు కృతకృత్యులు కాగలిగారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీస్పీకర్ ప్రవర్తనపై చర్చజరిపే అధికారం లోక్‌సభకులేదని వారు అభ్యంతరం చెప్పారు.

ఢిల్లీపత్రిక వార్తపై బెంగాల్ పి. సి. సి. అధ్యక్షుని ఖండన

కలకత్తా డిసెంబర్ 4 (యు.ఎన్.ఐ)

స్పీకర్ శ్రీ బిజయ్ బెనర్జీని తొలగించడానికై డిసెంబర్ 15వ తేదీన అసెంబ్లీహాలును బలప్రయోగం ద్వారా స్వాధీనం చేసుకోవడానికై కాంగ్రెసు పథకం సిద్ధం చేస్తున్నదని ఢిల్లీ నుండి వెలువడుతున్న ఒక వార్త ప్రకటించిన వార్తలో నిజం లేదని పశ్చిమ బెంగాల్ పి. సి. సి. అధ్యక్షుడు డాక్టర్ ప్రఫుల్ చంద్ర చుందర్ నేడు ప్రకటించారు.

వరంగల్ జైలులో శిక్ష అనుభవిస్తూ బి.యస్సీ పట్టా పొందిన ఖైదీ

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, డిసెంబర్ 4

వరంగల్ సెంట్రల్ జైలులో ప్రవేశించిన నిరక్షరాస్యుడైన ఒకఖైదీ శిక్షా కాలంలో బి.యస్సీ. పరీక్షకు ఇవ్వడమే కాక ఇప్పుడు యం. ఏ. పరీక్షకు హాజరు కావడానికి తయారు అవుతున్నట్టు జైలు సూపరింటెండెంట్ శ్రీ కపాడియా రాష్ట్రజైళ్ల శాఖ మంత్రి ఇబ్రాహీం అలీఖాన్‌కు గత గురువారం నాడు ఇక్కడ తెలియచేశారు రాష్ట్రమంత్రి ఇబ్రాహీం అలీఖాన్ గత గురువారం నాడు స్థానిక సెంట్రల్ జైలును సందర్శించి జైలులోని వివిధ పారిశ్రామిక యూనిట్లను, ఖైదీలకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు.

తర్వాత ఆయన జైలులోని ఖైదీలలో కొందరిని కలుసుకొని ఖైదీల సమస్యలు, ఇబ్బందులు గురించి విచారించారు. అనంతరం ఆయన షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల సంఘానికి ప్రారంభోత్సవం చేశారు.

విద్యార్థుల సమ్మె

(1వ పేజీ తరువాయి)

సమ్మె కొనసాగించారు.

వసతిలో కాష్పవాయు ప్రయోగం

మహబూబ్‌నగర్ జిల్లా వసతిలో నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన విద్యార్థులపై పోలీసులు కాష్పవాయువు ప్రయోగించారు.

వరంగల్‌లో విద్యార్థులు నేడు కూడా సమ్మె చేశారు.

చొక్కారావు విజ్ఞప్తి

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విద్యార్థుల కోర్కెలను ఉదారంగా పరిశీలించగలనని హామీఇచ్చినదృష్ట్యానైనా విరమించవలసిదిగా విద్యార్థులకు తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ చొక్కారావు విజ్ఞప్తి చేశారు.

మ్యాకులపేజీ హెచ్చింపులపట్ల నిరసనగా హైస్కూలు విద్యార్థులు సమ్మె నేడుకూడా కొనసాగిస్తున్నారు.

విద్యార్థులు నేడు నగరంలో దబీర్‌పురా స్టేషన్‌లో లోకల్ రైలుపై రాళ్ళు రువ్వినారు. కాచిగూడ, మలక్‌పేట, ముల్లేకల్లి ప్రాంతాలలో విద్యార్థులు రాళ్ళు రువ్విన పరిణామంగా ఆరు ఆర్. టి. సి. బస్సులకు అద్దాలు బద్దలైనవి. పోలీసులు లాఠీలు ప్రయోగించి విద్యార్థి సమూహాలను చెదరగొట్టారు.

చంచల్‌గూడాలోగల ప్రభుత్వ ముద్రణాలయం భవనంపై కూడా విద్యార్థులు రాళ్ళు రువ్వినారు.

సమ్మెకారణంగా వారుగు రోజులు మూసివేసిన తరువాత నేడే పాఠశాలలు తిరిగి ప్రారంభించారు. అయితే విద్యార్థులుతరగతులకు హాజరుకాలేదు.

విద్యార్థులు గుంపులుగాచేరి నగరంలో అమలులోఉన్న నిషేధాజ్ఞలను ధిక్కరించడానికి యత్నించారు.

పనోకొన్ని చోట్లలో రాళ్ళురువ్విన స్వల్పమైన సంఘటనలు మినహా నగరంలో పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నదని కీలక ప్రాంతాలలో పోలీసుకాపలా ఏర్పాటుచేసామని, పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ కె. వి. వి. సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడ పత్రికా విలేకరులకు తెప్పారు.

మానవ ప్రగతికి మూఢ విశ్వాసాలు ప్రధాన అవరోధం

ఢిల్లీ గోష్ఠిలో వక్తల వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 4 (యు ఎన్ ఐ)

మానవ జీవితంలో అన్ని రంగాలలో అభివృద్ధికి. మూఢ విశ్వాసాలు ఆటంకంగా తయారైనవని "మూఢ విశ్వాసాల నిర్మూలనపై ఇక్కడ ఏర్పాటుచేసిన చర్చా గోష్ఠిలో పాల్గొన్న వక్తలు ప్రకటించారు.

హేతుబద్ధ దృష్టికి అడ్డుగా లేకుండా చేసే ఈ మూఢ విశ్వాసాల వల్ల అన్ని రంగాలలో అభివృద్ధి కుంటుపడుతున్నదని హేతువును తెలుపుతూ వలెనే వారిలోధర్మ జిజ్ఞాస శూన్యంకాగా విశ్వాసాలను మూఢంగా అంటిపెట్టుకొని ఉండడంవల్ల ఈపరిస్థితి దాపురించినదని వారు అన్నారు.

నగరంలో నేడు

ఐదవ అంతర్జాతీయ కళాశాల సాంస్కృతిక క్రీడోత్సవాల ప్రతినిధుల సమావేశం నెహ్రూ స్టార్స్ సినిమాలో అధ్యక్షుడు పాయల్ రాత్రి 5.30కి రవీంద్రభారతి మినీ థియేటర్‌లో జరుగుతుంది సాంస్కృతికోత్సవాలు యీ నెల 17 నుండి 24వ తేదీ వరకు జరుగుతాయి.

* * *

సాయంత్రం 5-15 గంటలకు ప్రివెంటివ్ మెడిసిన్ ఇన్‌స్టిట్యూట్ ఆవరణలో రాష్ట్ర ఎన్ సి సి సంస్థ కార్యదర్శులు శిక్షణ కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేయబడింది. ఎన్ సి సి ప్రధాన కార్యదర్శి ఉద్దేశించి ప్రసంగిస్తారు.

7-12-67 గురువారం మధ్యాహ్నం 2-15కు ప్రారంభం

రసవత్తర ప్రణయ సన్నివేశాలుగల జానపద చిత్రం

విజయప్రొడక్షన్స్

"జగదేక వీరుని కథ" (కొత్త ప్రింట్)

ఎన్. టి. రామారావు. బి. సరోజాదేవి, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ

నిర్మాత, దర్శకుడు: కె. వి. రెడ్డి (ఇ. ఎస్ పి, అవార్డ్)

అంజలి-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-15, 6-00, 9-30

విజయరిలీజ్

16 వ సంయుక్తవారం

విశాల్ కంబైన్స్

అగ్నిదొర

దర్శకత్వం: బి. వి. శ్రీనివాస్

కాంతారావు. జయలలిత రాజశ్రీ

సుభాష్-ముషీరాబాద్ అమర్-చిక్కలగూడ

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

పూర్ణారిలీజ్

7-12-67 గురువారం ఉదయం 11-00

గొప్ప విడుదల

పాపాపకృత్యాలతో ఒడలుపులకింపజేసే సన్నివేశాలుగల చిత్రం

రిపబ్లిక్ ప్రొడక్షన్స్

"రక్త సిందూరం"

రాజశ్రీ, శోభన్ బాబు, గీతాంజలి, బాలయ్య, రామకృష్ణ, జయలలిత, ప్రభాకరరెడ్డి, పద్మశ్రీ నాగయ్య.

నిర్మాత, దర్శకుడు: సీతారామ్ — సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

సాగర్ (అలిక్స్) హైద్రాబాద్ — అప్సర (లాల్ దర్వాజ) హైద్రాబాద్ — కల్పన (ప్రాగటూల్స్) సికింద్రాబాద్

ఆదివారం వరకు 4 ఆటలు:

ఉ: 11-00. 2-30. 6-00. 9-30

లక్ష్మి-వరంగల్

ఈస్టిండియా రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

బసంత్ హైద్రాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్ — శ్రీ దుర్గాకళామందిర్ వరంగల్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ఆకాశవాణి

బుధవారం 6-12-1967

హైదరాబాద్-ఎ

405.4 మి 740 కి.హెర్ట్జ్
[89.42 మి 3355 కి.హెర్ట్జ్]
ఉ: 6.00 నుండి 7-45 వరకు
[42.02 మి 7140 కి.హెర్ట్జ్]
ఉ: 8-00 నుండి 9-00 వరకు
30.86 మి 9720 కి.హెర్ట్జ్
మ: 11-45 నుండి 12-05వరకు
మ: 12-30 నుండి 2-30 వరకు
62.50 మి 4800 కి.హెర్ట్జ్
సా: 5-30 నుండి రా: 10-40 వరకు
ఉ: 6-00 వందేమాతరం. మంగళ ధ్వని. కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 వాద్య గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 కె చంద్రమౌళిగారి గానం 7-45 శాస్త్రీయ సంగీత 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 జమాలుద్దీన్ బార్బియా సితార్ 9-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి

మ: 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే) 1-00 మహిళా సమాజం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. చిత్రసీమ 2-30 ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5 35 లలితసంగీతం 5-50 పద్య పఠనం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 హైదరాబాద్ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపలకు మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు. విశాల సంగీతం 6-30 వ్యవసాయక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 వెలుగు బాట 7-30 భారత దర్శనం 7-35 చిత్రసీమ 7-45 సంగీతవిభావరి పాడుతు విధులు 7-55 విశాలసంగీతం 8-00 బాటిక (మద్రాసునుండి రిలే) 8-30 వ్యాగరాజ కీర్తనలు కృతిదాసం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9 45. షేక్ హుస్సేన్ సాహెబ్ క్లారినెట్ 10-30 ఆంగ్లములో వార్తలు 10.35 హిందీలో వార్తలు 10-40 వాతావరణసూచన ఆవగణమణ, ప్రసారసమాప్తి.

కడప

333.3 మి (900 కి.హెర్ట్జ్)

సా: 5-30 నుండి రా: 11-40 వరకు శనివారములు మాత్రము

సా: 5-30 నుండి రా: 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మి 930 కి.హెర్ట్జ్

సా: 5-30 నుండి రా: 10.40 వరకు

హైదరాబాద్-బి

289 మి (1060. కి.హెర్ట్జ్)

మ: 2-00 చిత్ర వధ్ వే 2-10 ఉర్దూలో వార్తలు 2-20 మగధ సంగీత్ 2-30 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 2-50 మగధ సంగీత్ 3-00 ప్రసార సమాప్తి.

8-00 కన్నడ కార్యక్రమము 8-15 మరాఠీ ప్రోత్సాహకు 8-30 కుమారగంధర్వ 9-00 మలయాళ 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 ఆవగణమన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మి 840 కి.హెర్ట్జ్)

ఉ: 6-00 వందేమాతరం, శుభోదయం. ప్రసార విశేషాలు 6-10 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 జానపదులు 6-55 విశాలసంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వారి 7-45 హిందీపాఠము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ వారి 9-00 వార్తాప్రసార సమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12-05 ప్రసార సమాప్తి

12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం. పద్యపఠనం (హైదరాబాదు నుండి రిలే) 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వార్తా సమీక్ష 6-25 ప్రకటనలపండుగ 6-30 పిల్లలకు 7-00 తెలుగులో వార్తలు 7-15 వెలుగుబాట 7-30 ఆరోగ్య వర్ధకమైన అభ్యాసాలు 7-40 ఈవెలబాట 7-45 లలితసంగీతం 8-00 భజనలు 8-30 చిత్రతరంగిణి-ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-45 అప్పుడు వర్షిణి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 ఆవగణమన ప్రసార సమాప్తి.